

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 05, ఆగష్టు 2024 | 16 పేజీలు


## సమ్మక్క సారలమ్మ సన్నిధిలో ఆధ్యాత్మికత వెల్లివిరియాలి : మంత్రి సీతక్క




9లో..

ములుగు జిల్లా, ప్రభాతవార్త : మేడారం ఐటిడిఏ గెస్ట్ హౌస్‌లో సమ్మక్క సారలమ్మ 2024 మేడారం జాతర నిర్వహణ ఖర్చులు, మేడారం అభివృద్ధి కార్యాక్రమాలపై మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఐటిడిఏ, పి.ఓ. చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్, జిడిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డిఓ కే. సత్యాపాల్ రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించినారు.

## పంచాయతీ ఎన్నికల్లో పార్టీల జోక్యం

### పంచాయతీ ఎన్నికలకు పులుముకున్న రాజకీయ రంగు

2లో..



ఎన్నిక అనే ప్రక్రియ స్వేచ్ఛాయుత ఎంపిక కాకుండా ఓటర్లకు తమ అభ్యర్థిని ఎన్నుకునే స్వేచ్ఛ లేకుండా డబ్బుతో, మద్యంతో, తాయిలాలతో ప్రలోభపెడుతున్నారు. ఈ ప్రక్రియ అంతా ప్రజాస్వామ్య ఎన్నిక అనే బదులు బలవంతపు ఎన్నిక అనడం సబబేమో.. విద్యకు, విజ్ఞానానికి, నాగరికతకు ఎంతో దూరంగా అడవిలో బ్రతుకుతున్న ఆదివాసులు చైతన్యంతో ఏర్పర్చుకున్న జనతన సర్కార్ నిజమైన ప్రజాస్వామిక ఎన్నిక అనడంలో సందేహం లేదు.

బయ్యారం,ప్రభాతవార్త గ్రామాల్లో స్వయం పాలన కొనసాగాలని ఎటువంటి రాజకీయాలకు తావులేకుండా గ్రామాభివృద్ధికై తమలో ఒకరిని ఎన్నుకొని ప్రజాసంక్షేమాన్ని చూడాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగం ఎన్నికల్లో పార్టీల గుర్తులు లేకుండా ఎన్నికలు ఆరోగ్యకర వాతావరణంలో జరగాలని నిర్దేశించింది. కాని నేడు పంచాయతీ ఎన్నికలు రాజకీయ రంగు పులుముకున్నాయి. అధికారంలో ఉన్న పార్టీలే ఎన్నికలు ఎప్పుడు జరగాలి, ఎలా జరగాలి, రిజర్వేషన్లు కూడా వారే నిర్ణయించేంతటి దుర్భర వ్యవస్థ ఏర్పడింది.

## మళ్లీ దందా...



2లో..

### నల్ల పరదాలు కప్పి డీజిల్ అక్రమ రవాణా మరోసారి బట్ట బయలైన బంక్ బండారం

ములుగు క్రైమ్, ప్రభాతవార్త : ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఉన్న పెట్రోల్ బంకుల నుండి మొబైల్ ట్యాంకర్లతో అక్రమంగా డీజిల్, పెట్రోల్ దందాపై గతంలో వార్త దినపత్రికలో వచ్చిన కథనంపై జిల్లా సివిల్ సప్లై అధికారులు ఒక్కరోజు హడావిడిగా బంకులలో తనిఖీలు చేపట్టి మమ అనిపించారు.






## తీగరాజుపల్లి భూకబ్జాలపై ఎమ్మెల్యే సీరియస్





2లో..

- అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి
- సంగెం ఎమ్మెల్యేను ఆదేశించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ/వరంగల్/సంగెం: వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామ కూడలిలోని చౌరస్తాలోని ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న విలువైన గ్రామకంట్ల 563 సర్వే నెంబర్ భూమిని ఓ మాజీ ఎంపిపి, మండల గులాభి నేత సుమారు రెండు కోట్ల విలువ చేసే పది గుంటల భూమిని ఆక్రమించి ప్లాట్లుగా చేసి అమ్మిన విషయంపై వార్త జాతీయ దినపత్రిక వరుస కథనాలు, వాస్తవాలను ప్రచురించిన విషయం తెలిసిందే. దీనిపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి తీవ్రంగా స్పందించి ఆదివారం సంగెం ఎంఆర్వోను ఫోన్లో మాట్లాడారు.






# తీగరాజుపల్లి భూకబ్జాలపై ఎమ్మెల్యే సీరియస్





మొదటి పేజీ తరువాయి

అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని తీగరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు, మండల నేతలు తన దృష్టికి తీసుకొచ్చారని వెంటనే అక్రమ నిర్మాణాలు తొలగించాలని చెప్పినప్పటికి ఎందుకు ఆలస్యం అవుతుందని ఎమ్మెల్యే రేవూరి సంగెం ఎంఆర్వో రాజ్‌కుమార్‌పై సీరియస్ అయ్యారు. అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి భూకబ్జాలకు పాల్పడిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎంతటి వారైనా కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని అధికారులు ఈ వ్యవహారంపై ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదని రెండు మూడు రోజుల్లో సమగ్ర నివేదిక తనకు అందించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని తీగరాజుపల్లి గ్రామ కంట్ల భూములను కాపాడాలని సంగెం ఎంఆర్వో రాజ్‌కుమార్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభాతవార్త ప్రతినిధులతో ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో గులాబీ లీడర్లు పట్టణాలతో పాటు గ్రామాల్లో సైతం అనేక భూకబ్జాలకు పాల్పడ్డారని అసైన్డ్ చెరువు శిఖం



భూములు దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న గ్రామ కంట్ల విలువైన భూములను కాజేశారని నియోజకవర్గంలోని ప్రజలు తన దృష్టికి తీసుకొస్తున్నారని కబ్జాలకు పాల్పడిన ఎవరినైనా వదలనని ఎమ్మెల్యే రేవూరి అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఇగ కబ్జాదారుల ఆటలు సాగవని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే వార్త పత్రిక జాతీయ పత్రిక భూకబ్జాలను వెలికి తీయడం అభినందనీయమని ఎమ్మెల్యే రేవూరి అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో సంగెం ఎంఆర్వో రాజ్‌కుమార్ వివరణ ఇస్తూ గ్రామ ప్రజల విజ్ఞప్తి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు తీగరాజుపల్లి గ్రామకంట్ల భూమిని సర్వే చేయించామని 563 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమి ఎకరా 26 గుంటలు ఉండగా అందులో గత 15 సంవత్సరాలకు ముందు ఇద్దరు ముగ్గురు ఇళ్ల కట్టుకొని స్థిరపడినారని మేయిన్ రోడ్డుకు తాత్కాలికంగా షెడ్లు నిర్మించుకొని కొందరు వ్యాపారం చేస్తుండగా మిగిలిన భూమిలో సుమారు 10గుంటలను కబ్జాచేసి ప్లాట్లుగా చేసి అమ్మినట్లు తమ దృష్టికి వచ్చిందని తమ దృష్టికి రాగా వెళ్లి పరిశీలించామని ఆ కబ్జాకు గురైన భూమి గ్రామకంట్ల భూమే అని తేలిందని త్వరలోనే వాటిని తొలగిస్తామని ఎమ్మెల్యే రేవూరికి ఎంఆర్వో హామి ఇచ్చినట్లు తెలుస్తోంది.

**గ్రామ పెద్దల స్పందన....**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ పెద్ద సోలగూడి భాస్కర్‌రావు...**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎంపిపి సొల్లేటి వీరాచారి గత బీఆర్ఎస్ అధికార పార్టీ పేరు చెప్పుకొని గ్రామంలో ఉన్న కొందరి గులాబి నేతల సహకారంతో కబ్జాచేసి ప్లాట్లుగా మార్చి సుమారు 2 కోట్ల భూమిని కాజేయగా అక్రమంగా నిర్మాణాలు కొనుగోలు చేసిన కొనుగోలు దారులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని అక్కడ ఒక గుంట ధర 20లక్షలకు పైగా మార్కెట్లో పలుకుతుందని దీనిపై వార్త వరుస కథనాలు ప్రచురించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అధికారాన్ని అడ్డం పెట్టుకొని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, భూమిని కాజేసిన సదరు వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి గత ఆరు నెలల క్రితం రెవిన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చినా రెవిన్యూ అధికారులు గ్రామ ప్రత్యేకాధికారి, గ్రామ కార్యదర్శి నాన్చుడు దోరణితో వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాలతో అధికారులు స్పందిస్తారని భాస్కర్‌రావు ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఇటికాల రాములు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు.....**



తీగరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇటికాల రాములు కబ్జాలపై వార్త ప్రచురించిన వరుస కథనాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి గ్రామ పార్టీ విజ్ఞప్తి మేరకు ఆరు మాసాల క్రితమే భూకబ్జా దారులు కొనుగోలు దారులకు దొంగచాటుగా రిజిస్ట్రేషన్ చేయాలని ప్రయత్నిస్తున్న సందర్భంలో ఎమ్మెల్యే ఎంఆర్వోకు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకి ఫోన్ ద్వారా సంప్రదించి రిజిస్ట్రేషన్ ఆపాలని ఆదేశించడంతో అట్టి రిజిస్ట్రేషన్ ఆగిందని రాములు తెలిపారు. కోట్ల రూపాయల విలువైన భూములను కాపడటానికి స్పందించిన ఎమ్మెల్యే రేవూరికి ఇటికాల రాములు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా విలువైన పల్లె ప్రభుత్వ భూములను రెవిన్యూ అధికారులను కాపాడాలని ఇటికాల రాములు కోరారు.

# పంచాయతీ ఎన్నికల్లో పార్టీల జోక్యం

మొదటి పేజీ తరువాయి

అక్కడ ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వాలు మన దగ్గర పార్టీల చేత, పార్టీల కొరకు, పార్టీల యొక్క ప్రభుత్వాలు మాత్రమే గ్రామాల్లో ఎన్నిక అవుతున్నాయి. గ్రామపంచాయతీల పెంపు పూర్తిగా రాజకీయపరమైంది. 300మంది ఓటర్లు ఉన్న వాటిని కూడా పంచాయతీలుగా చేసి ప్రజలను మానసికంగా విడగొట్టి చైతన్యాన్ని చంపేసిన గత ప్రభుత్వం అంటూ ప్రస్తుత ప్రభుత్వం లేదు లేదు చిన్న పంచాయతీల ఏర్పాటుతో గ్రామాల అభివృద్ధి సాధ్యం, సుసాధ్యం చేసింది మేమే అంటున్న గత ప్రభుత్వం. పంచాయతీల పెంపు ఎందుకు చేశారన్న ప్రశ్నకు నేడు సరైన సమాదానం ప్రజలే చెప్పాలి. జనం చెడిపోలేదు, నాయకులూ చెడిపోలేదు, ప్రజల్లో ఉన్న చైతన్యాన్ని, శక్తిని బయలుకు తీసుకరాలేకపోవడం మన అసమర్థత. ప్రజాస్వామ్యం వికృతరూపం దాల్చింది నేడు అది కేవలం కాగితాలకే పరిమితమైంది. ప్రజల భాగస్వామ్యం లేనిదే ప్రజాస్వామ్యం కాజాలదు. కేవలం ప్రజలు ఓటేస్తే ప్రజాస్వామ్యం కాదు, ప్రజలు తమను తాము పరిపాలించుకుంటేనే నిజమైన ప్రజాస్వామ్యం. అధికారాన్ని ప్రజల చేతికి ఇవ్వడమే ఎన్నికల లక్షణం. గుత్తాదిపత్యం చేసే పార్టీలను రాజకీయ అవసరాల కోసం వచ్చే రాజకీయ పార్టీ ఇటు నేనే రేపు ప్రభుత్వం మారినా అటు నేనే మారెదల్లా మా చొక్కా రంగులే తప్ప మేము కాదు అంటూ వ్యవహరించే నాయకులను గ్రామాల నుండి తన్ని తరిమికొట్టి రాజకీయాలకతీతంగా పంచాయతీలను ఎన్నుకొని నిజమైన గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించుకొండి. ఎన్నికల బరిలో నూటికి 90శాతం నుండి ప్రజలకు మంచి చేయాలని, సొంతూరుపై మమకారంతో వచ్చేవాళ్లే కాని కాలక్రమేనా ఎన్నికల్లో విపరీతమైన డబ్బు ఖర్చుచేయాల్సి రావడంతో వారు తప్పుదారి పడుతున్నారు. కాదు.. కాదు మనమే వారిని తప్పు దారి పట్టిస్తున్నాం. రాజకీయ పార్టీల నాయకులకు కావాల్సింది పంచాయతీల్లో పదవికాంక్ష. పదవికాంక్షతో కాకుండా నిస్వార్థంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి నడుంకట్టిన సమర్ధులకే కుల, మత బేదాభిప్రాయాలు లేకుండా పంచాయతీ ఎన్నికల్లో పట్టంకట్టండి.

# మళ్లీ దందా...



మొదటి పేజీ తరువాయి

మొబైల్ ట్యాంకర్లతో అక్రమంగా డీజిల్, పెట్రోల్ వ్యాపారం చేస్తున్న కేటుగాళ్లకు అధికారుల అండతోనే అక్రమంగా అనుమతులు లేని మినీ ట్యాంకర్లతో ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా అమ్మకాలు సాగిస్తున్నారని ఆధారాలతో సహా నిరూపించిన ఆదివాసీ సంఘాల ఆరోపణలను సివిల్ సప్లై అధికారులు గాలికి వదిలేశారు. మొబైల్ ట్యాంకర్లలో డీజిల్, పెట్రోల్ అక్రమ దందాపై వార్తా కథనంతో గతంలో అప్రమత్తమైన బంకు యాజమాన్య మొబైల్ ట్యాంకర్లను గుట్టుగా రహస్య ప్రాంతాలకు తరలించారు.

సివిల్ సప్లై అధికారులు అప్పుడే క్షేత్రస్థాయిలో అక్రమాలపై దృష్టి సారించకుండా తూతూ మంత్రపు తనిఖీలు చేశారని ఆదివాసి నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోర్స నరసింహమూర్తి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఎంత హడావుడి చేసిన సివిల్ సప్లై అధికారులు మొబైల్ ట్యాంకర్ల డీజిల్ దందా గుట్టు విప్పలేకపోయారు. ఏటూరు నాగారం జాతీయ రహదారిపై ఉన్న భారత్ పెట్రోల్ బంకులో తేదీ ఆగస్టు 3,2024 రాత్రి 8 గంటలు సమయంలో టిటి.యస్. 28 టి6146 నంబర్ గల మిని గూడ్స్ వాహనంలో ఉన్న ట్యాంకర్‌పై నల్లటి పరదాకప్పి అక్రమంగా డీజిల్ నింపుతున్నారు. మొబైల్ ట్యాంకర్ ద్వారా డీజిల్ పెట్రోల్ అమ్మకాలకు అనుమతులు లేవని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి గతంలో తెలియజేశారు. మొబైల్ ట్యాంకర్ ద్వారా డీజిల్ పెట్రోల్ అక్రమ వ్యాపారం చేస్తున్న వారిపై 1955 ఎసెన్షియల్ కొమిడేటిస్ యాక్ట్ 6-ఎ ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసినా నేటి వరకు కూడా ఈ బంకుల అక్రమ దందాపై అధికారులు నోరు మెదకపోవడంలో అంతర్యం ఏమిటో వారికే తెలియాలి.

# ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందజేయాలి




## పలు పార్టీ నాయకులు డిమాండ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

గత ఆరు రోజుల నుండి జగిత్యాల జిల్లా జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు నిరాహార దీక్ష చేస్తున్నా జర్నలిస్టులకు మద్దతుగా ఆదివారం వివిధ పార్టీ కుల సంఘాల,నాయకులు మద్దతు తెలిపారు.యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్,మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్ఏ భారీ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాటలపై ఇప్పటికీ సాక్షాత్కారం లేకపోవడం,జర్నలిస్టుల నిరాహార దీక్షను పట్టించుకోకపోవడం,చాలా పెద్ద పరిణామం,గత రెండు రోజులుగా జర్నలిస్టులు తమ ప్రాణాలను అర్పించేందుకు సిద్ధమవుతూ గతంలో ఇచ్చిన ప్రభుత్వ వాగ్దానాల నీళ్ల మూటలు అయ్యాయన్నారు.బిజెపి రాష్ట్ర నాయకుడు ముదుగంత రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి. ప్రజాప్రతినిధులు మారుతున్నారు కానీ జగిత్యాల జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు జర్నలిస్టులతోని పనిచేయించుకోవడమే తప్పా వారు కోరుతున్న ఇంటి స్థలాలను ఇప్పటి వరకు ఇవ్వకపోవడం సమంజసం కాదని ఇంటి స్థలాలు వచ్చే వరకు బిజెపి తరపున మా పూర్తి మద్దతు ఉంటుందని పేర్కొన్నారు.మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు వచ్చే విధంగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పేర్కొన్నారు.ఇంటి స్థలాల విషయంలో నా మద్దతు పూర్తిగా ఉంటుందని అన్నారు.సీనియర్ న్యాయవాది రాచకొండ రమణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఒక 30 సంవత్సరాల నుండి జగిత్యాలలో ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు గుర్తించి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నానని పేర్కొన్నారు.విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు టివి సత్యం మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇంటి స్థలాలు అందజేయాలని పేర్కొన్నారు.ఇంటి స్థలాల కోసం జర్నలిస్టుల చేస్తున్న దీక్షను బిజెపి రాష్ట్ర నాయకులు ముదిగంటి రవీందర్‌రెడ్డి,ఎసిఎస్ రాజు,లింగంపేట శ్రీనివాస్,నిమ్మరసం ఇచ్చి నిరాహార దీక్ష విరమింపజేశారు.

## జర్నలిస్టుల ఇంటి స్థలాలకై కృషి చేస్తా

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జర్నలిస్టుల ఇంటి స్థలాలకై కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన ఉద్యమ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోనిస్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన జర్నలిస్టుల నిరవధిక దీక్షకు హాజరై సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం సంజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల మంజూరుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని గతంలో స్థలం కేటాయించడం జరిగిందని ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను స్వయంగా తీసుకెళ్తానని అన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

## పాడె మోసిన ఎమ్మెల్యే మురళీనాయక్



గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అదేరోజు మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడి అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసారు. వివరాలిలా ఉన్నాయి. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఆదివారం మండలంలో పర్యటించారు. గుండెంగ గ్రామ శివారు తండాల్లో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు తేజావతు అమృనాయక్, తేజావత్ శంకర్‌నాయక్‌ల కుటుంబాలను కలిసి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. మదనాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు లింగాల యాదవరెడ్డి తండ్రి లింగాల రాంచంద్రారెడ్డి మృతి చెందగా అక్కడికి వెళ్లిన ఎమ్మెల్యే రాంచంద్రారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన అంత్యక్రియల్లో పాల్గొని బంధువులతో పాటు పాడె మోసి తన అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా మర్రిమిట్ట గ్రామంలో తాటి అనిల్ అనారోగ్యంతో మృతి చెందగా అతని అంత్యక్రియల్లో కూడా ఎమ్మెల్యే పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మదనాపురంలో రాంచంద్రారెడ్డి మృతదేహాన్ని బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ జెడ్పీటీసీ కొడిదెల సంజయ్‌కుమార్, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్‌లు కూడా సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.




# ఏపూరులో ప్రత్యేక వైద్యశిబిరం

గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త



మండలంలోని ఏపూరు గ్రామంలో ఆదివారం నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్, శుశృత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రూ.2.5 లక్షల విలువైన మందులను ఉచితంగా పంపిణి చేసారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో స్థానికుల అభ్యర్థన మేరకు వైద్య శిబిరం ఏర్పాటు చేయగా శిబిర నిర్వహణ కొరకు తాము అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు గ్రామ తాజా మాజీ సర్పంచ్ మౌనికదిలీప్‌నాయక్ తెలిపారు.

# అనారోగ్యంతో అంగన్వాడి టీచర్ మృతి

కేసముద్రంరూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త



మండలంలోని కోరుకొండపల్లి అంగన్వాడి టీచర్ బీరవెల్లి ప్రేమలతరెడ్డి కొన్నిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట మండలపార్టీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, బండారు దయాకర్, సట్ల శ్రీనివాస్, భూలోకరెడ్డి, వసంతరావు, అల్లం గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, బాలాజిరెడ్డి, ఉపేందర్, సారయ్య, చంద్రయ్య, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, సమీర్, అరుణ్, రమేష్, మహేందర్, మహేష్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మండల కార్యదర్శి చోప్పరి శేఖర్, ప్రార్టీ శ్రేణులు ఉన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి దార స్నేహబిందులు కూడా ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, జయరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, సరోజ, తిరుపతమ్మ, మంగమ్మ, స్వరూప, ఆండాలు, సలీమ, రజిని, నిర్మల, యశోద, మల్లికాంబ తదితరులు ఉన్నారు.

# ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

గంగారం, ఆగస్టు 4, ప్రభాతవార్త



గంగారం మండలంలో ఈనెల 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముడిగ రాంచందర్ కోరారు. గంగారంలో ఆదివారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలానికి చెందిన ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పెసా మొబిలైజర్లు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆదివాసీ దినోత్స వాన్ని ఘనంగా జరుపుకునేవిధంగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు మొల్కం లక్ష్మీనర్సు, యాప బ్రహ్మయ్య, మొల్కం వీరస్వామి, జజ్జరి శివకృష్ణ, మొల్కం రామనాథం, సువర్ణపాక రమేష్, ఈక ఆదినారాయణ, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం, ఎవిఎస్ రాష్ట్రనాయకుడు యాప అశోక్ పాల్గొన్నారు.

# ట్రాక్టర్ యూనియన్ ఆర్థికసాయం

గూడూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త



గుజరాత్ రాష్ట్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని మట్టెవాడ శివారు నేలవంచ గ్రామానికి చెందిన మూతి శ్రీను దశదిన కర్మల నిర్వహణకు మట్టెవాడ ఆదివాసీ ట్రాక్టర్ యజమానుల యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయమందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన మూతి శ్రీను మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి కార్యక్రమ నిర్వాహకులకు రూ.10వేలు అందజేసారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు వాసం వీరస్వామి, వట్టం శ్రీరాములు, మూతి రమేష్, ఒరేగ సుందరేందర్, ఈసం వెంకన్న, పొడుగు లింగయ్య, కల్తి రమేష్ పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ శిబిరం

కేసముద్రంరూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మధుమే వ్యాది శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 70మందికి మధుమేహ వ్యాదిని గుర్తించి వారికి మందులు పంపిణీ చేశారు. బ్లూక్రాస్ మందుల కంపెనీ బాధ్యులు లింగ ప్రసాద్ రూ.20వేల విలువగల మందులను ఉచితంగా అందజేశారు. ఈ శిభిరంలో క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్, ట్రెజరి సత్యనారాయణ, వెంకటేష్, ప్రభాకర్, కిరణ్, యాకాంతంగౌడ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కేసముద్రం, ఆగస్టు 4, ప్రభాతవార్త

కేసముద్రం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆ పాఠశాలలో చదువుకున్న 1996-97 ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులు స్థానిక హరిహర గార్డెన్ వేదికగా ఈ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన క్లాస్‌మేట్స్ ఈ సమ్మేళనంలో తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన గురువులను పిలుచుకొని వారిని ఘనంగా సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమాబాబు, కృష్ణమూర్తి, నమ్మాళ్వార్, రమేష్‌రెడ్డి, రాజ్వీర్, సువర్ణ, వెంకటేశ్వర్లు, విద్యార్థులు ఉపేందర్, వీరయ్య, రమేష్, బీరయ్య, శ్రీను, మురళి, ప్రసాద్ పాల్గొన్నారు.

# గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే

కేసముద్రం, ఆగస్టు 4, ప్రభాతవార్త

విలేజి కేసముద్రంకు చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త బోళ్ల కట్టయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తలకు తీవ్రగాయమై శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటుండగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఆదివారం ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# గంగారం మండలంలో ఫ్రెండ్‌షిప్‌డే

గంగారం, ఆగస్టు 4, ప్రభాతవార్త

గంగారం మండలంలోని పలు గ్రామాల్లో ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలు జరుపుకున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా స్నేహితులంతా కలుసుకొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్ని బంధాల కన్నా స్నేహ బంధం గొప్పదని చెప్పుకున్నారు. ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బాండ్స్ కట్టుకొని సంబురాలు జరుపుకున్నారు. జీవితకాలం కలిసి ఉండాలని కోరుకున్నారు.



# ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ సోదరునికి అండగా ఉంటాం

**-మంథని నియోజకవర్గంలో అత్యధిక యూత్ కాంగ్రెస్ సభ్యత్వాలు చేయాలి**

**-మంథని నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశంలో దుద్దిల్ల శ్రీను బాబు**



కాటారం, ఆగస్టు 4, ప్రభాతవార్త

రానున్న యూత్ కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యంలో బాగంగా ఈ రోజు కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వగృహం నందు మంథని నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీను బాబు మాట్లాడుతూ... రానున్న యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మంథని నియోజకవర్గ పరిధిలోని 10 మండలాల మరియు మంథని నియోజకవర్గ సంబంధించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బరిలో ఉన్న అభ్యర్థులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. కావున అభ్యర్థులు ఆగస్టు 5 నుండి సెప్టెంబర్ 5 వరకు జరగనున్న యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే మంథని నియోజకవర్గాన్ని అత్యధిక సభ్యత్వాలు చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేయాలని శ్రీను బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎరవెల్లి విలాస్‌రావ్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి బండం కిషోర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షులు చీమల సందీప్, వంశీ, రాజేందర్, క్రాంతి, ప్రవీణ్, రెబల్ రాజు, బియన్ శివ మరియు రాహుల్ మరయు నజీర్ ఖాన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాన్‌షాపులో పట్టుబడిన నిషేదిత గుట్కా

దేవరుప్పుల, ఆగస్టు 4 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం సింగరాజుపల్లిలో షాపుల తనిఖీల్లో భాగంగా ఓ పాన్‌షాపులో నిషేదిత గుట్కా పట్టుకున్నట్లు స్థానిక ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం మండలంలోని సింగరాజుపల్లి చౌరస్తాలో పలు షాపులను తనిఖీచేస్తుండగా పాన్‌షాపులో నిల్వచేసి అమ్ముతున్న గుట్కా పట్టుపడింది. ఈసందర్భంగా పాన్‌షాపు నడుపుతున్న బాసిపాక ప్రదీప్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం ఎస్ఐ సృజన్‌కుమార్ మాట్లాడుతూ నిషేధిత గుట్కా, తంబాకు విక్రయించినట్లయితే కఠినచర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ మసూద్, కుమారస్వామి పాల్గొన్నారు.

## స్నేహ బంధం ఎంతో మధురం



ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 4 ప్రభాతవార్త :

స్నేహ బంధం ఎంతో మధురం అని వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, నవనిర్మాణ్ కోచ్, కేయూ పీఆర్ఓ డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల అన్నారు. వరంగల్‌లోని పిన్నావారి వీధిలోని వాసవిక్లబ్ వరంగల్ కార్యాలయంలో క్లబ్ ఇన్‌చార్జి ప్రెసిడెంట్ తోట మార్కండేయ అధ్యక్షతన ఆదివారం ఉదయం నిర్వహించిన స్నేహితుల దినోత్సవం కార్యక్రమంలో క్లబ్ అందచేసిన సన్మానాన్ని స్వీకరించి మాట్లాడారు. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో అందరు స్నేహితులు ఉంటారు. కానీ హితులు కొద్దిమందే అన్నారు. సామాజిక మాధ్యమాలలో మిత్రులు చాలామంది ఉంటారు కానీ నిజమైన మిత్రులు ఎవరు అనేది మనమే తెలుసుకోవాలన్నారు. క్లబ్ నిర్వహించు సేవా కార్యక్రమాలు, శిక్షణ కార్యక్రమాలు మరిన్ని చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి పల్లెర్ల వీరన్న, ఇంటర్నేషనల్ ఆఫీసర్ మల్యాల వీరమల్లయ్య, పుల్లూరు కిషోర్, గోవింద రాజులు, డాక్టర్ గుంటూరు వెంకటనారాయణ పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి

రఘునాథపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :



యువత రాజకీయాల్లోకి రావాలని, భవిష్యత్‌లో యువత దేశంలో అత్యంత అద్భుతమైన పాత్ర పోషించాలని తెలంగాణ రాష్ట్రయూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అభ్యర్థి ఎడ్ల భాస్కర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంల ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువజన కాంగ్రెస్‌ఎన్నికలలో యువత ఆదర్శంగా నిలిచి పెద్దఎత్తున ఎన్నికల్లో పాల్గొనాలన్నారు. జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండాసురేఖ, సీతక్క, నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆశీస్సులతో రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అభ్యర్థిగా నిలబడిన తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరిస్తామని రాబోయే రోజుల్లో యువత అన్ని విభాగాల్లో ముందుండేలా కృషాచేస్తామన్నారు. ఈనెల 5నుంచి సెప్టెంబరు 5వరకు జరగనున్న యూత్‌కాంగ్రెస్ ఎన్నికల్లో యువత అత్యధికంగా పాల్గొని భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు.

## ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదల

**-ఎన్ఎస్‌యుఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్‌గౌడ్**

పరకాల, ఆగస్టు 4, ప్రభాతవార్త

నిరుద్యోగ యువతీ యువకుల ఆశలు నెరవేర్చేందుకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని ఎన్ఎస్‌యుఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్‌గౌడ్ ఒక ప్రకటణలో పేర్కొన్నారు. తెలంగాణ నిరుద్యోగులకు జాబ్‌క్యాలెండర్ విడుదల చేసి శుభవార్త చెప్పిన ముఖ్యమంత్రికి, ప్రభుత్వాలు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారమే ప్రతీ ఏటా జాబ్ క్యాటెండర్ విడుదల చేస్తున్నామన్న మాటకు కట్టుబడి అసెంబ్లీలో డిప్యూటి సీఎం మమల్లు భట్టి విక్రమార్క జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో ఏయే పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయి, నోటిఫికేషన్ ఎప్పుడు ఎగ్జామ్స్ ఎప్పుడు అనే వివరాలను ముందుగానే వెల్లడించనున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో పలు పోటీ పరోలకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయని భావిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోటుపాట్లను గురించి ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకొని జాబ్‌క్యాలెండర్ రూపొందించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేపరు లీకేజీలతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురయ్యారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే టీజీఎస్పీకీ కొత్త చైర్మన్‌ను నియమిచడంతో పాటు బోర్డులో సంస్కరణలు అమలు చేశారని చెప్పారు. యూపీఎస్సి కేరళ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అనుసరిస్తున్న పద్దతలు విధానాలను అర్థం చేసుకునేందుకు సీనియర్ ఐఏఎస్‌లతో రెండు కమిటీలను వేసి వారి సూచనలు అమలు చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగులకు జాబ్‌క్యాలెండర్ ఒక వరమన్నారు. పదేండ్ల కాలంలో ఒక్క జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయడం చేతకాని బీఆర్ఎస్ నేతలు విమర్శలకు దిగడం సిగ్గుచేటన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## సామాజిక సేవలో యువకులు

మల్హర్‌రావు, ఆగస్టు 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తాడిచర్ల గ్రామంలోని చీటిపల్లెలో శేనం నిఖిల్, కుంట రాకేష్, చీటి యువరాజ్, పినుమల్ల సది అనే నలుగురు యువకులు తాగునీటి కోసం వేసిన మానేరు పైపు నీరు పోసే చోట మురుగునీరు, బురద ఉండడంతో జనం ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి నలుగురు యువకులు తమ సొంత ఖర్చుతో సిమెంట్‌తో ప్లాట్‌ఫామ్ నిర్మించడం జరిగింది. దీంతో యువకులను గ్రామ ప్రజలు అభినందించారు.

## రేపటి ప్రజాదివాస్ రద్దు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమాన్ని రేపు అనివార్య కారణాలతో రద్దు చేస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ ఖరే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి వచ్చే సోమవారం యధావిధిగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

చిల్పూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :

మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలోని పలువురు కుటుంబాలను కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు మాలోతు రాజునాయక్ పరామ ర్శించి ఆర్థికసాయం అందచేశారు. శ్రీపతిపల్లి గ్రామంలో గుర్రపు రామయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని మాలోతు రాజునాయక్ పరామర్శించి రూ.3వేల నగదుతోపాటు 50కేజీల బియ్యంను సహాయం గా అందచేశారు. అదేవిధంగా అదేగ్రామంలోని మోతె రవి కుమార్తె భవాని అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి అండగా ఉంటానని రూ.3వేలు నగదుతోపాటు 50కేజీల బియ్యంను అందచేశారు. గ్రామశాఖ అధ్యక్షులు పోలవేణి నరేష్, మోతె మహేష్, బాలకృష్ణ, చంద్రయ్య, ఉపేందర్, వెంకటయ్య, కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.





# నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# పంచాయతీ ఎన్నికలకు సన్నాహాలు

**పల్లెల్లో రాజకీయ వాతావరణం**

**రిజర్వేషన్ల మార్పుపై సందిగ్ధం**

**ఆరు నెలలుగా ప్రత్యేక పాలన**

**మూడు విడతల్లో పోరుకు సమాయత్తం**

**సెప్టెంబర్ 21,25,30తేదిల్లో పోలింగ్**

**అక్టోబర్ 1,2తేదిల్లో ప్రమాణ స్వీకారం**




రఘునాథపాలెం, ఆగస్టు 3, ప్రభాతవార్త: గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఈ మేరకు విధి విధానాలు మార్గదర్శకాలు రూపొందిస్తుంది. గత ఆరు నెలలుగా సర్పంచ్ లేకపోవడంతో ప్రత్యేక పాలన కొనసాగుతుంది. సర్పంచ్‌లు లేకపోవడంతో ప్రత్యేక పాలన కొనసాగుతుంది. సర్పంచ్‌లు లేకపోవడంతో పంచాయితీ కార్యాలయాలు బోసి పోతున్నాయి. మరో వైపు పంచాయితీ కార్యదర్శులు సతమవుతున్నారు. చేతిలో చిల్లిగవ్వ లేకపోతే అప్పుల్లో పంచాయితీలు కార్యదర్శి అన్న సామెతగా ఉంది, నిధులు లేనందువలన పంచాయితీల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా ఉంది. దీంతో పలుమార్లు కసరత్తు చేసిన అనంతరం ఎట్టకేలకు స్థానిక పోరుకు ప్రభుత్వం సమాయత్తం అవుతుంది. ఎలాగైన అన్ని అనుకున్నట్లు జరిగితే సెప్టెంబర్ నెలలో ఎన్నికలు నిర్వహించాలని ఆలోచనలో ప్రభుత్వం ఉంది. మూడు విడతల్లో సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించి పంచాయితీల్లో కొలువు తీరనుంది. సెప్టెంబర్ 21,25,30 తేదిల్లో ఎన్నికల పోలింగ్ నిర్వహించడానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏడాది ఫిబ్రవరి రెండో తేది నుంచి సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయింది. ఆనాటి నుండి ప్రతి గ్రామ పంచాయితీకి ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. వీరు మాత్రం ఏమి చేయలేక కనీసం పంచాయితీల వైపు కూడా కన్నెత్తి చూడడం లేదు. సర్పంచుల్లో నిధులు ఉన్నా లేకపోయినా గ్రామాల్లో వీధిలైట్లు పచ్చదనం పరిశుభ్రత పరిస్థితి మీద దృష్టిసారించేవారు. ఈ పరిస్థితులకు గట్టెకాలంటే ఎట్టకేలకు సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తే తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదల అయ్యే అవకాశం లేదు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందే గ్రామాల్లో రాజకీయ పార్టీల్లో వాతావరణం వేడెక్కింది. ఒక వేళ నిర్దేశించిన ముహూర్తానికి ఎన్నికలు జరిగితే పంచాయితీలో సర్పంచ్‌లు అక్టోబర్1,2 తేదిల్లో పదవీ ప్రమాణ స్వీకారం మహోత్సవం చేసే అవకాశం ఉంది.

# సీపీ(ఐ)ఎం ఆధ్వర్యంలో కేరళ వరద బాధితులకు సహాయాన్నిధి సేకరణ



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త: ప్రకృతి అందాలకు నిలయమైన కేరళ రాష్ట్రం ఇటీవల వరదలతో అతలాకుతలమై ఎంతో మంది ప్రాణాలు కోల్పోగా ఎంతోమంది గూడు, నీడ లేక నిర్వాసితులైన నేపథ్యంలో అక్కడ ఉన్న ప్రజలను ఆదుకోని అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం సీపీఐఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేరళ సహాయ నిధిని వసూలు చేశారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేరళ ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాల్సిన కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. పట్టణంలోని ప్రజలు కేరళ రాష్ట్రానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా, బండారు శరత్ బాబు, ఎర్రంరెడ్డి వెంకట రామారావు, పొరెల్లి సంతోష్ కుమార్, నాదెండ్ల లీలావతి, పట్టణ నాయకులు నాగరాజు లక్ష్మణ్ భూపేందర్, కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అడవులను రక్షించుకోవాలి

**- పచ్చనిచెట్లతోనే ఆరోగ్యం**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 :



అడవులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ ఆవరణంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అడవులతోనే మానవమనుగడ ముడిపడి ఉందన్నారు. పచ్చనిచెట్లతోనే ఆరోగ్యమని, ప్రతిఒక్కరు ఇంట్లో మొక్కలు నాటి పెంచాలన్నారు. అడవులు ఉంటేనే వర్షాలు ఎక్కువగా పడతాయని, వాతావరణంలో అనుకూలమైన మార్పులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం అహ్మదుల్లా, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు పిర్నాకి నవీన్, కూరపాటి సౌజన్య, జి.కోటేశ్వరరావు, కూచిపూడి బాబు, గణేష్‌రెడ్డి, గాండ్ల సురేష్, పాతూరి వెంకన్న, దొడ్డపనేని మధు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గోడ కూలి వ్యక్తి మృతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :





భద్రాచలం పట్టణంలోని తాతగుడి సెంటర్‌లో గల సాయిరాం హోటల్‌లో పనిచేస్తున్న కార్మికుడు పక్కన గల పురాతన ఇల్లుకు సంబంధించిన గోడ కూలి మరణించిన సంఘటన ఆదివారం ఉదయం తెల్లవారు జామున వెలుగు చూసింది. ఈ మేరకు పట్టణ ఎస్సై విజయలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం ... హోటల్‌లో గత పదేండ్లుగా పనిచేస్తున్న వెంకన్న (47) అనే కార్మికుడు రోజువారీ మాదిరిగానే ఉదయం హోటల్‌కు వచ్చి నీళ్ళ కోసం వెనకకు వెళ్ళగా ఇటీవల కురిసిన వర్షాలకు పక్కన ఉన్న పురాతనమైన ఇల్లుకు సంబంధించిన గోడ హోటల్‌వెనుక గల రేకులపై పడడంతో రేకుల కింద ఉన్న వెంకన్న గాలి ఆడక మృతిచెందాడని వివరించారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను సమీక్షించి మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగిందని అన్నారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించడం జరిగిందని తెలియజేశారు. ప్రతి రోజు ఉదయమే తాతగుడి సెంటర్‌లో తిరుగుతూ హోటల్‌లో పనిచేస్తూ చిరునవ్వుతో అందరిని పలకరించే వెంకన్న హఠాత్తుగా మరణించడంతో తాతగుడి సెంటర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ప్రజలకు మేలు జరగాలనేదే ప్రభుత్వ ధ్యేయం

**- అందరితో శభాష్ అనిపించుకునేలా పనిచేస్తా**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**




మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 : అన్నివర్గాల ప్రజలకు మేలు జరగాలనేదే ప్రభుత్వధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ ఆవరణలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధిని రాష్ట్రప్రభుత్వం పరుగులుపెట్టిస్తుందన్నారు. ఇచ్చినమాట నిలబెట్టుకునేలా ఆరుగ్యారెంటీ పథకాలను అమలుచేస్తుందని, మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్రప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితబస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అన్నిరంగాల్లో రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళుతుందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరువచ్చాయని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. 5ఏళ్లలో 17500 ఇండ్లను తీసుకువచ్చి అట్టడుగువర్గాల పేదలకు ఇండ్లు కట్టిస్తానని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతిఒక్కరికి కొత్తగా రేషన్‌కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల ప్రక్రియను ప్రారంభించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేసిందన్నారు. అందరిచేత శభాష్ అనిపించుకునేలా పనిచేస్తానని అన్నారు. అన్నివర్గాల ఆశీర్వాదాలు, ఆశీస్సులు రాష్ట్రప్రభుత్వానికి ఉండాలన్నారు. మీగ్రామానికి ఎలాంటి అభివృద్ధిపని కావాలన్నా నేరుగా తననే కలిసి ధరఖాస్తు ఇవ్వాలన్నారు. ఎవ్వరి మాటలు నమ్మవద్దని, మొన్నటివరకు ఉన్న ప్రభుత్వం ప్రజలను అన్నిరకాలుగా దగాచేసిందన్నారు. పులుసుబొంత ప్రాజెక్టు ఫైల్ ఫైనాన్స్‌లో ఉందని, నిధులు ఖచ్చితంగా తీసుకువచ్చి పనులు ప్రారంభించేలా కృషిచేస్తానన్నారు. మణుగూరు మండలంలో రేగులగండి చెరువును అభివృద్ధిచేస్తానని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. సుమారు 120మంది లబ్ధిదారులకు రూ.1కోటి 20లక్షల విలువగల కళ్యాణలక్ష్మిషాదీముబారక్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం అహ్మదుల్లా, ఎంపీటీసీ సభ్యులు గుడిపూడి కోటేశ్వరరావు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ జనాభా

### దామాషా ప్రకారం వర్గీకరణను చేపట్టాలి
### వెంటనే జీవో జారీచేసి అమలు చేయాలి
### చిందు హక్కుల పోరాట సమితి
### రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు

**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** జనాభా దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణకు వెంటనే జీవో జారీ చేసి అమలు చేయాలని చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు తెలిపారు. 30 సంవత్సరాల నుండి మాదిగ మరియు ఉప కులాలు సుధీర్ఘమైన పోరాటం అనంతరం భారత దేశ సర్వోన్నత న్యాయ స్థానం ఎస్సీని ఉప వర్గీకరణ చేయవచ్చునని తీర్పు ఇచ్చారని అన్నారు. ఆర్టికల్ 341 వర్గీకరణకు అడ్డంకి కాదని, షెడ్యూల్డ్ కులాలను మార్చడానికి గాని లేదా ఇతర కులాలను ఇందులో చేర్చడానికి అనుమతించదని ప్రస్తుతం ఉన్న 59 కులాలను వర్గీకరణ ఆయా రాష్ట్రాలలో ఉన్న కులాల సామాజిక ఆర్థిక రాజకీయ విద్య సంస్కృతి వృత్తి అసమానతల ఆధారంగా వర్గీకరణ చేయవచ్చునని మెజార్టీ న్యాయమూర్తులు సంచలనమైన తీర్పు ఇచ్చారని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పును చిందు హక్కుల పోరాట సమితి స్వాగతిస్తుందని, 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో చిందు కులస్థులు సామాజిక ఆర్థి రాజకీయ విద్య ఉద్యోగం సంక్షేమ రంగాల్లో అత్యంత వెనుకబడి దుర్భరమైన జీవితాలను గుడుపుతున్నారని ఆయన ఆవేదన చెందారు. దళితుల్లో దళితులుగా, అంటరాని వారిలో అంటరాని వారిగా కాలం వెళ్లదీస్తున్నారని అనాది కాలం నుండి చిందు యక్షగానా రామాయణ, మహాభారత, పురాణాలను నీతి నియమాలను న్యాయం, ధర్మాలను సమాజానికి వారి ఆట పాటల ద్వారా అందిస్తున్నారని వెంకటేశ్వర్లు తెలిపారు. వీరిని 1976 లో రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ఎస్సీ జాబితాలో చేర్చినారని, చిందు కులస్థులు మాదిగ అశ్రీత కులముగా ఉంటూ వస్తున్నారని ఆయన వివరించారు. కులవృత్తి లేక



సినిమా, టీవీ మొదలగు ప్రసార సాధనాల వల్ల చిందులు కూలీ పనులకు పోయి కార్మికులుగా చిరు వ్యాపారులుగా జీవితం గడుపుతున్నారని అన్నారు.

### చిందులకు విద్య అందని ద్రాక్షేనా..?

చిందు కళాకారులుగా ఊరు ఊరు తిరగడం మూలంగా, సరైన అవకాశం లేక స్థిర నివాసం లేక విద్యకు చిందు కులస్థులు విద్యకు దూరంగా ఉన్నారని తెలిపారు. కొద్దో గొప్పో చదువుకున్నప్పటికీ పై చదువులకు వెళ్లడానికి దశాబ్ద కాలం వరకు కుల ధృవీకరణ ఇచ్చే గతేలేదని, దీనితో రిజర్వేషన్ ఫలాలు అందక నూటికి 25 శాతం వరకు కూడా ఉన్నత చదువులు చదువుకున్న దాఖలాలు లేవని తెలిపారు. చదువులు అంతంత మాత్రమే ఐనప్పుడు ఉద్యోగాల ఊసే లేదని, ఒక వేళ ఉన్నా వాళ్లను వేళ్ల మీద లెక్క బెట్టవచ్చునని, ఆర్థిక సంక్షేమ రంగాల్లో చిందులది అధమ స్థానమని ఆయన వివరించారు. దశాబ్ద కాలంగా చిందు ప్రజలు నిరాధారణకు, అవమానాలకు అవహేళనకు గురవుతున్నారని, కనీసం ఉండడానికి ఇండ్లు లేక స్థిర చర ఆస్తులు లేక వ్యవసాయ భూములు లేక నలిగిపోతున్నారని ఆయన అన్నారు.

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లు ఖర్చు చేసిన చిందులకు ఒక్క పైసా చెందలేదు...

ఎస్సీల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ చిందులకు పది సంవత్సరాలుగా ఎస్సీలకు కేటాయించిన వివిధ కార్పోరేషన్, దళిత బంధు సంక్షేమ పథకాల్లో సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం 39 శాతం ఉన్న మాదిగలు 70 శాతం పథకాలు, 27 శాతం ఉన్న మాలలు 24 శాతం పథకాలు అనుభవిస్తే, మిగతా 57 ఉప కులాలు మొత్తం కలిపి 34 శాతం జనాభా ఉన్న వీళ్లు కేవలం 6 శాతం మాత్రమే సంక్షేమ పథకాలు అనుభవించారని ఆయన వివరించారు. ఉపకులాల్లో అనుభవించిన పథకాల్లో నేతకాని 2 శాతం, మెచి కులస్థులు 1 శాతం, మిగతా 53 ఉపకులాలు 1 శాతం మాత్రమే అనుభవించారని వెంకటేశ్వర్లు గణాంకాల ప్రకారం తెలిపారు.

### 57 ఉపకులాల జనాభా 23 లక్షల 14 వేలు అందులో చిందులు 3 లక్షలు ఉన్నారు...

57 ఉపకులాల జనాభా 23 లక్షల 14 వేల 920 ఉన్నదని, ఇందులో చిందు కులస్తుల జనాభా సుమారు 3 లక్షలు ఉన్నారని వెంకటేశ్వర్లు తెలిపారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ను లేదా కమిటీని వేసి ఎస్సీ 59 ఉప కులాల జనాభాను సేకరించి ఆర్థిక సామాజిక స్థితిగతులను, సంస్కృతి ఆచారాలను బట్టి మరియు ఉపకులాల నాయకులతో చర్చించి సూచనలు సలహాలు తీసుకొని గ్రూపులు ఏర్పాటు చేసి, మాల మాదిగలను ఎవ్వరిని కలవకుండా రెండు గ్రూపులలను వేరు వేరుగా ఉంచాలని సూచించారు. 57 ఉప కులాలను వారి వారి వృత్తిపరంగా సాంస్కృతుల ఆధారంగా శాస్త్రీయ పద్ధతిలో వర్గీనకరణ చేసి అన్యాయానికి గురైన ఉపకులాలకు న్యాయం చేయాలని తెలిపారు. గతంలో చేసిన వర్గీకరణను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించలేదని చిందు హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తుంది.

# ఎస్సీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

### పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి
### డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్
### జిల్లా కన్వీనర్ జక్కుల శరత్ కుమార్
### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి

**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో ఎస్సీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని డిఎస్ఏ జిల్లా కన్వీనర్ జక్కుల శరత్ కుమార్ మంత్రి సీతక్కకు ఆదివారం వినతి పత్రం అందజేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని ఎస్‌సి ఎస్ఎంహెచ్ మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఎస్సీ విద్యార్థులకు ఎస్ఎంహెచ్ హాస్టల్ లేక ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రంలో చదువుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హాస్టల్ సౌకర్యం లేక పేద మధ్య తరగతి విద్యార్థులు చదువులు మధ్యలోనే అపివేస్తున్నారని వెంటనే హాస్టల్ మంజూరు చేయాలని వారు మంత్రి సీతక్కను కోరారు.

### బాలుర, బాలికల పాఠశాలలో వసతులు కరువు...
### డిఎస్ఏ జిల్లా కన్వీనర్ శరత్ కుమార్

ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలల్లో కనీస వసతుల కరువయ్యాయని డిఎస్ఏ జిల్లా కన్వీనర్ జక్కుల సతీష్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా డిఎస్ఏ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సందర్శించడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థులకు త్రాగడానికి నీరు లేకపోవడం దారుణం అని అన్నారు. వర్షాకాలంలో బడిలో నీరు చేరుతుందని అన్నారు. అలాగే క్లాస్ రూంలు మంజూరు అయినప్పటికీ పనులు చేపట్టలేదని తెలిపారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం సరిగా లేదని, నైట్ డ్యూటీ వాచ్‌మెన్ లేకపోవడంతో పాఠశాల ఆవరణలో దుండగులు పాఠశాలలో ఏరి బీరు బాటిల్స్ త్రాగి పగులగొట్టడం జరిగిందని, కాంపౌండ్ గోడ పక్కన మల మూత్ర విసర్జన చేయడం చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా నడిబొడ్డున ఉన్న పాఠశాలల్లోనే పరిస్థితి ఇలా ఉంటే మారు మూల ప్రాంతాల పాఠశాలల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ భాను ప్రతాప్ పాల్గొన్నారు.








## 19న ములుగులో జంపన్న చారిటబుల్ ట్రస్టు

### ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్న డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్
### మొదటి ఆహ్వాన పత్రిక ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌కు అందజేసిన ట్రస్టు ఫౌండర్ భూక్య జంపన్న నాయక్



**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ములుగు నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ జంపన్న చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేశారు. ఈ మేరకు జంపన్న చారిటబుల్ ట్రస్టు ను ఈ నెల 19న ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్‌బిఐ రోడ్డు లో తనకు ఉన్న స్వంత భవనంలో మధ్యాహ్నం 12.30 కు ప్రారంభోత్సవం చేయనున్నారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ట్రస్టు ఫౌండర్ భూక్య జంపన్న నాయక్ మాట్లాడుతూ జంపన్న చారిటబుల్ ట్రస్టు కుల, మత, ప్రాంత, బేదాలు లేకుండా రాజకీయాలకు అతీతంగా శ్రీ మేడారం సమ్మక్క సారక్క తల్లి ఆశీస్సులతో సమ్మక్క తల్లి తనయుని పేరు మీదుగా జంపన్న చారిటబుల్ ట్రస్టు యొక్క పేరును నామకరణం చేయడం జరిగిందని తెలిపారు. మానవ సేవే మాధవ సేవా అనే నినాదంతో సేవా చేయాలనే దృక్పథంతో జంపన్న చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ ట్రస్టులో 100 నుండి 150 అంశాలను చేర్చడం జరిగిందని వాటిలో పేద విద్యార్థులను చదవించడం, ప్రోత్సహించడం పేదలకు ఆరోగ్యం రీత్యా బాధపడుతున్న పేదలకు వైద్య సదుపాయాలకు అయ్యే వైద్యమును చేయించడం పేద రైతులను ఆదుకోవడం, వృద్ధులకు సహాయ పడడం, గ్రామాలలో మంచినీటి సదుపాయం కల్పించడం, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆదుకోవడం గో సంరక్షణ, ఆరోగ్య రీత్యా లలంబులెన్స్‌ను ఏర్పాటు చేయడం జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఉచిత భోజనం మొదలైన అంశాలు బైలాస్‌లో ప్రధానంగా చేర్చడం జరిగిందని ఆయన తెలిపారు. తన ట్రస్టు ద్వారా పేదవారిని ఆదుకోవడం తన జన్మ ధన్యమని భావించుకుంటానని జంపన్న నాయక్ అన్నారు. ప్రతి మనిషి ఎల్లప్పుడు నేనూ నా కుటుంబం నా సంపాదన అని కాకుండా పేద వాడికి సహాయం చేస్తే ఆ భగవంతుడు మనం చేసిన పుణ్యానికి మనకు లేదా మన పిల్లలకు మంచి చేస్తాడని ఆయన తెలిపారు. మనం మంచి చేస్తే మంచి జరుగుతుందని, చెడు చేస్తే చెడు జరుగుతుందని, ప్రతి ఒక్కరు కూడా మంచి చేద్దాం మంచి కర్మను పొందుతామని జంపన్న నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఈరబోయిన రాజేందర్ ముదిరాజ్ రిటైర్డు ఆర్మీ, గుండారపు రాజు గంగపుత్ర, గణేష్ పరిడ, నేరేళ్ల శ్రీకాంత్, గజ్జెల బోట్ల కార్తీక్, రాంబాబు, శ్రీను రెడ్డి, మహేష్ యాదవ్, రవీందర్ గౌడ్, చాకలి సాంబయ్య, అమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు బాల సదనంలో జెన్ జాగృతి అభియాన్ కార్యక్రమం

**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని బాల సదనం లో ఆదివారం జన్ జాగృతి అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సూపరిండెంట్ సుమతి మాట్లాడుతూ బాల సదనం లో ఉన్నటువంటి పిల్లలకు అవయవ దాన ఆవశ్యకతని వివరించారు. భవిష్యత్తులో అవయవాలు దొరకడం చాలా ఇబ్బందిగా ఉంటుందని, రక్త దానం తర్వాత అవయవ దానం చేయడం ముఖ్యమని, ప్రతి ఒక్కరు అవయవ దానం చేయడం ద్వారా మన మరణానంతరం మనం చేసే అవయవ దానం ద్వారా ప్రపంచాన్ని మరల చూసే అవకాశం ఉంటుందని నేను కూడా దానం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రజని, బాలసదనం కౌన్సిలర్ రాణి, సిహెచ్ఎల్ కేసు వర్కర్ నాగమణి మరియు హోమ్ మదర్ సౌజన్య, బాలసదనం పిల్లలు పాల్గొన్నారు.

# ముందు చూపు ముఖ్యం... !



ప్రతి అధికారి నిబద్ధదతో పని చేస్తే బాగుటుంది

జాతర ప్రాంతంలో డిఎఫ్‌వో రాహుల్ జాదవ్‌తో కలిసి మొక్కలు నాటిన మంత్రి

మండల వ్యాప్త సమస్యలపై మంత్రికి ప్రజల వినతులు

ముందుస్తు జాతర కోసం ప్రణాళికలు సిద్ధం చేయండి

జంపన్నవాగు ముంపు గ్రామాలు అప్రమత్తంగా ఉండండి

ప్రజలు మొక్కలతో స్వాగతం పలకడం సీతక్క హర్షం

**మేడారం, ఆగస్టు 05, ప్రభాతవార్త:** కోట్లాది మంది భక్తులు సందర్శించే మేడారం జారతపై ముందు చూపు ఉండాలని స్త్రీ శిశు సంక్షమే, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. జాతర నిర్వహణకు 6 నెలల ముందుగానే సమీక్షలు నిర్వహించడం, ముందు చూపుతో పనులు చేస్తే బాగుటుంది. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడకుండా 10రోజులు ముందుగానే ప్రభుత్వం దృష్టికి తీసుకెళితే నిధులు మంజూరుకు ఇబ్బంది కరంగా ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ క్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ, పీఆర్ శాఖ మంత్రి సీతక్కకు ఆధివారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిచడంతో అధికారులను అప్రమత్తం చేసినట్లయింది. జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధ్యక్షతన చేపట్టే పనుల కోసం సమీక్ష నిర్వహించారు. ఇందులో తొమ్మిది శాఖ అధికారులు చేపట్టే పనులను తెలియజేయాలని కోరారు ఇందుకు కావాల్సిన ప్రతి పాదనలను వారం రోజులలోగా సిద్ధం చేయాలని ఆదేశించారు. అధికారులు ప్రజా సమ్యలను పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. అప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ క్రమంలో ప్రతి అధికారి నిబద్ధతతో పని చేస్తే సమస్యలు పరిష్కారమై అభివృద్ధికి దోహదపడుతాయని అన్నారు. అప్పుడే గ్రామాల్లో సమస్యలు లేకుండా ప్రజలు ప్రశాంతంగా జీవిస్తారని తెలిపారు. అధికారులు ప్రజల కోసం పని చేస్తున్నారనేది ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు.

**ప్రతి ఒక్కరు మొక్కలు నాటితే గ్రామాలు హరితహారమే :**

గ్రామాల్లోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు మొక్కలు నాటితే గ్రామాలన్నీ





హరితహారంగా ఉంటాయన్నారు. డిఎఫ్ఓ మంత్రి రాహుల్ కిషన్ జాదవ్ మంత్రి సీతక్కతో కలిసి మేడారం పరిసర గ్రామాలు జాతర ప్రాంతాలతో మొక్కలు నాటించారు. పలు మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. మంత్రి పంపిణీ చేసిన ప్రతి మొక్కను కూడా ప్రతి ఒక్కరు ఇంటి పరసరాల్లో నాటాలని సూచించారు. జాతర పరిసరాల్లో మొక్కలను నాటితే భక్తులకు ఆహ్లాదకరంగా ఉంటుంది. అందరూ బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పాటిస్తే గ్రామాలన్నీ పచ్చదనంతో నిండి ఉంటాయి. భావి తరాల భవిష్యత్ సస్యశ్యామలంగా ఉంటుంది. మనం మొక్కలు నాటడం నిర్లక్ష్యం చేస్తే బావి తరాల జీవితం అందకారం అవుతుంది. అన్ని వర్గాల ప్రజలు అన్ని శాఖల ఉద్యోగులపై గురుతరమైన బాధ్యత ఉంది

**మండల వ్యాప్తంగా మంత్రికి సమస్యలపై వితనులు :**

మేడారం సందర్శించిన మంత్రి సీతక్కకు మండల వ్యాప్తంగా పలు గ్రామాల ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. పలు సమస్యలపై అంద జేసిన వినతిపత్రాలను పరిశీలించి తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. అంతే కాకుండా ప్రజల కోసమే తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కళాశాల విద్యార్థులకుమంజూరైన స్కాలర్షిప్ చెక్కులు, వితంతువులకు మంజూరైన పెన్షన్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎస్పీ శబరి, ములుగు డిఎస్పీ రవీందర్, అధనపు కలెక్టర్‌లు మహేందర్‌జి, శ్రీజా ,ఐటిడిఏ పీవో చిత్రా మిశ్రా, ఆర్డీవో గోపాల్ రెడ్డి, తహసీల్దార్ తోట రవీందర్, మేడారం ఈవో రాజేందర్, ఎంపిడివో వసునా, పస్ర సీఐ రవీందర్, తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, మేడారం ఎఫ్ఆర్ ఎల్లయ్య, తాడ్వాయి ఎఫ్ఆర్ఓ సత్తయ్య, అటవీశాఖ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విలేకరుల ఇంటి స్థలాల్లో అన్నీ కొర్రీలే

కలగానే విలేకరుల ఇంటి స్థలాలు

ఏపార్టీ అధికారంలో ఉన్నా ముందుకు వెళ్ళడం లేదు

గత 30సంవత్సరాలుగా విలేకరుల పోరాటం

మంత్రి సీతక్క పైనే విలేకరుల ఆశలు

*మంగపేట ఆగస్టు4, ప్రభాతవార్త*

తెలంగాణా రాష్ట్ర సాధన ఉధ్యమంలో విలేకరుల పాత్ర కీలకమైంది. నిత్యం అనేక సమస్యలపై పత్రికల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంతో కీలక పాత్ర విలేకరులది. అటు వంటి విలేకరులు తమకు ఇంటి స్థలాలు కావాలని నాయకుల చుట్టూ అధికారుల తిరిగినా ఫలితం ఉండటం లేదు, అనేక సార్లు కలెక్టర్, తహశీల్దార్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల చుట్టూ అనేక సంవత్సరాలుగా తిరిగినా కనుచూపు మేర కూడా విలేకరుల ఇంటి స్థలాల సమస్య పరిష్కారమయ్యేలా కనిపించడం లేదు. మాజీ సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే విలేకరులకు ఇంటి స్థలాలు, జర్నలిస్ట్ కాలనీ నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి 10సంవత్సరాల కాలం గడిపారు అయినా విలేకరుల సమస్య పరిష్కారం కాలేదు. ప్రభుత్వాలు జర్నలిస్టులపై ఎందుకు అంత వివక్ష చూపుతున్నారన్నది ప్రశ్నార్ధకం. గత 30సంవత్సరాలుగా మేము విలేకరులమని చెప్పుకుని తిరుగుతున్న వారు మీరు మీకోసం ఏమి సాధించారు అంటే ముక్కున వేలేసుకునే పరిస్థితి. ఏనాయకుడినైనా అన్నా మాకు సమస్య ఉంది అంటే మీరు విలేకరులు మీకు సమస్యా అని నవ్వి వెళ్ళే వారే ఎక్కువగా ఉంటారు. తెలంగాణాలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8నెలలు అవుతుంది మంత్రులు అందరూ ప్రజా పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. మరి విలేకరు సమస్యలపై కూడా సానుకూలంగా ఉన్నా అధికారులు కొర్రీలు పెడుతున్నారు. కొందరు రాజకీయ పార్టీల నాయకులు సైతం పుల్లలు పెడుతున్నారు. విలేకరులకు ఎక్కడ రెవెన్యూ స్థలం చూసినా దానిని కొందరు ఆక్రమించు కుంటున్నారు. అధికారులను తప్పుతోవ పట్టిస్తున్నారు. దాదాపుగా అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. మంగపేట మండలంలో వందలాధి ఎకరాల రెవెన్యూ భూములు ఆక్రమణలో ఉన్నాయి, వందలాధి ఎకరాల అడవులను నరికి సాగు చేసుకుంటున్నారు. ప్రభుత్వ, అటవీశాఖ భూములను అక్రమంగా పట్టాలు చేసుకున్నారు ఇంత జరుగుతున్నా ఎవరికీ పట్టదు 30సంవత్సరాలకు పైగా విలేకరులుగా పని చేస్తున్న అర్హులైన విలేకరులకు కేవలం 2గుంటల స్థలం ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

**మంత్రి సీతక్కపైనే ఆశలు**

గతంలో ములుగు ఎమ్మెల్యేగా గెలిచిన సీతక్క, ప్రస్తుతం మంత్రిగా ఉన్నారు విలేకరులంటే ఆమెకు అభిమానం అందరి విలేకరుల ఆశలు అన్నీ సీతక్కపైనే ఉన్నాయి. సీతక్క సైతం అనేక సార్లు జిల్లా కలెక్టర్‌కు, తహశీల్దార్‌కు విలేకరులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కోరినా వారు ఆసమయంలో సరే అని తర్వాత దానిని మరచి పోవడం వారికి పరిపాటిగా మారుతుంది. మంగపేట మండలంలో ఎంత మంది విలేకరులు ఉన్నారు అర్హులను గుర్తించి వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని గతంలో సీతక్క ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, చందూలాల్ మంత్రిగా ఉన్న సమయంలో అనేక సార్లు వారి చుట్టూ విలేకరులు అందరూ కలిసి ఇంటి స్థలాల కోసం తిరిగారు. ఆసమయంలో ఆర్డీఓగా ఉన్న ప్రస్తుత అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ రెవెన్యూ భూమిని పరిశీలించి సర్వే కూడా చేయించారు. అయినా ఎదో ఒక సమస్య వల్ల ఆగిపోయాయి ఆస్థలం ఇప్పుడు ఆక్రమణకు గురైంది. అది అధికారులకు కనిపించడం లేదా అన్నది ప్రశ్నార్ధకం. నేడు మంగపేట మండలంలో మంత్రి సీతక్క పర్యటన ఉంది ఈసందర్భంగా అయినా విలేకరుల ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని ఏదో ఒక ప్రకటన చేయాలని మంగపేట మండలంలోని విలేకరులు మంత్రిని కోరుతున్నారు.

## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# డ్రగ్స్ నిర్మూలిద్దాం ... డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

యువత మత్తు పదార్ధాలకు బానిసలు కావొద్దు: ఎఏస్పి





**ఏటూర్‌నాగారం, ఆగస్టు 04, ప్రభాతవార్త** డ్రగ్స్ నిర్మూలిద్దాం ... డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ అన్నారు. స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మత్తు పదార్దాల నిర్మూలన వాల్ పోస్టర్లను ఏఎస్పి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్ధాలకు బానిసై యువత బంగారు భవిష్యత్‌ను అందకారం చేసుకోవద్దని సూచించారు. నేడు యువత మత్తు పద్దారాల వినియోగం ద్వారా ప్రమాదంలో పడే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డబ్బు సంపాదన కోసం కొందరు గంజాయి వంటి మత్తు పదార్ధాలను విక్రయిస్తున్నారని ఇలాంటి స్వార్ధ పరుల చేతుల్లో యువత బలి కావొద్దని ఆయన అన్నారు. విద్యార్థులపై ఎంతో ఆశతో తల్లిదండ్రులు ఉన్నత చదువులు చదివించి మీ భవిష్యత్‌కోసం ఎదురు చూస్తున్నారని, తల్లిదండ్రుల గురించి యువత ఆలోచించాలని సూచించారు. మత్తు పదార్ధాలు సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్ధాల నిర్మూలణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. డ్రగ్స్ గంజాయి గురించి సమాచారం అందించిన వారికి నగదు బహుమతి అ అందజేయబడుతుందని, సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, విద్యార్థులు , ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గూటికి బీఆర్ఎస్ జెడ్పి కో ఆప్షన్

కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అశోక్

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 04, ప్రభాతవార్త:*



కాంగ్రెస్‌లో చేరికల పర్వకం కొనసాగుతుంది. స్థానిక జె డ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం కారు దిగి హస్తం గూటికి ఆదివారం చేరారు. బీఆర్‌పార్టీలో కీలకనేతగా వ్యవహరించిన ఆమె కాంగ్రెస్ చేయి అందు కోవడంతో ములుగు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి ఊహించని షాక్ తగిలినట్ల యింది. మేడారంలో ఆదివారం జరిగిన సమావేశంలో ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ వలియాబీ సలీంకు కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు మంత్రి సీతక్కతో ములుగు జిల్లా మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రజా సేవే కర్తవ్యంగా ఆమె భావించి ప్రజలకు మరింత సేవలు చేసేందుకు అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని భావించి కాంగ్రెస్‌లో చేరినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. అయూబ్‌ఖాన్, జిల్లా నాయకులు ఖలీల్ ఖాన్, మండల పార్టీ అద్యక్షులు చిట మట రఘు, క న్నాయిగూడెం మండల అద్యక్షులు ఎండి. అప్సర్ పాషా, భానోత్ రవిచందర్, ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధన పోరాటమే మార్గం



హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త: జాతీయ బీసీ ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీసీల హక్కుల కోసం రౌండ్ టేబుల్ సమావేశం హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో కొలా జనార్ధన్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ తొలి స్పీకర్ మధుసూదన్‌చారి మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని వెంటనే స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. బీసీ జనసభ నాయకులు డాక్టర్ రాజారాం యాదవ్ మాట్లాడుతూ కులగణన చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు ముందుకు రాకపోవడం వలన బీసీలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు కులగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రతి ఏటా బీసీలకు 20వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి బడ్జెట్లో 9000 కోట్లు కేటాయించి అన్యాయం చేసిందని 42 శాతం రిజర్వేషన్ ప్రకటించకుండా స్థానిక సంస్థ ఎన్నికల్లోకి వెళ్లడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే మేనిఫెస్టోలో పెట్టినంటి హామీలను నెరవేర్చాలని కామారెడ్డి డిక్లరేషన్‌ని అమలుపరచాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ప్రొఫేసర్ తిరునహరి శేషు బీసీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కామారెడ్డిలో చేసినటువంటి డిక్లరేషన్‌పై తమ వైఖరి ప్రకటించి స్థానిక ఎన్నికల్లోకి వెళ్లాలని, కేంద్ర ప్రభుత్వం వెంటనే కులాల వారీగా జనాభా లెక్కల సేకరణ చేయాలని తెలంగాణ రాష్ట్రంలో కూడా కులాల వారీగా జనాభావ లెక్కల సేకరణ చేయాలని తెలంగాణ రాష్ట్రంలో కూడా కులాల వారిగా లెక్కల సేకరణ చేసి అందరికీ సమాన వాటాను పంచాలని చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు లెక్చరర్స్ యూనియన్ బీసీ నాయకులు వేణుమధవ్, దారబోయిన సతీష్, వీరబోయిన తిరుపతి, ప్రశాంత్, ఎల్.రాజగోపాల్, శ్రీనివాస్, మహేశ్వరరావు, మార్క శంకర్, నారాయణ, డాక్టర్ సాంబమూర్తి, శ్రీధర్, వెంకన్న, భద్రయ్య, అరవింద చారి, కృష్ణమురళి యాదవ్, రాజేందర్‌గౌడ్, కృష్ణ, సుధాకర్, మార్క విజయ్‌కుమార్, గొర్రెల ఐలేష్‌యాదవ్, మేకల కృష్ణయ్య, పులి రజినీకాంత్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, గౌరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ కబడ్డీ 'కింగే' హనుమకొండ జిల్లా అధ్యక్షుడు

### మహ్మద్ అజీజ్ ఖాన్





ప్రభాతవార్త- సుబేదారి: హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ దగ్గర ఎన్ఎస్ కన్వెన్షన్ హాల్లో హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశము ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో 13 మండలాలకు చెందిన కార్యవర్గ సభ్యులు క్రీడాకారులు క్రీడాభిమానులు ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కొత్త కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రిటర్నింగ్ ఆఫీసర్లుగా కర్తయ్య మాట్లాడుతూ అన్ని పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే రావడంతో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సంఘం పరిశీలకులు కైలాష్‌యాదవ్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ పరిశీలకులు అశోక్ సమక్షంలో ఎన్నికను ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కొత్త కార్యవర్గంలో జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ అజీజ్‌ఖాన్, కార్యదర్శులుగా సారంగపాణి, సహాయ కార్యదర్శిగా సద్దాం హుస్సేన్, కోశాధికారిగా శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు అజీజ్‌ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ కబడ్డీ క్రీడ గత పది సంవత్సరాలుగా ఎంతో పురోగతి సాధించింది అన్నారు. అలాగే రాభోయే రోజుల్లో హనుమకొండ జిల్లా జట్టుతో పాటు తెలంగాణ రాష్ట్ర జట్టు జాతీయస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేందుకు ఒక లక్ష రూపాయలు, ఒక నెల వ్యవదిలోనే ఉపయోగిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కబడ్డీ సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

**కొత్త కార్యవర్గ సభ్యుల వివరాలు....**

అధ్యక్షులు మహ్మద్ అజీజ్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి ఆకుల సారంగపాణి, చైర్మన్ సోదా రామకృష్ణ, కోశాధికారి చమ్మ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొత్త కృష్ణారెడ్డి, కుమార్, సంపత్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎండి సద్దాం హుస్సేన్, ఎండి అక్రమకాన్, పసుల రమేష్‌గౌడ్, రాజమౌళి, ఈసీ మెంబర్స్ అడ్వైజర్స్ బిన్ని లక్ష్మణ్, సృజన్‌కాంత్‌గా ఎన్నుకోబడ్డారు.

## చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు



హసన్ పర్తి, ఆగస్టు 4, ప్రభాతవార్త: దేవాంగుల కులస్తుల ఇలవేల్పైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు హసన్ పర్తి హండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామంలోని దేవాంగుల కులస్తులందరూ ఉదయం నుండే అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించి, ఉత్సవాలను ఘనంగా ప్రారంభించు కున్నారు. ప్రతి ఇంటి నుండి పిల్లాపాపలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దేవాంగుల కులదైవమైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారు పిల్లాపాపలను చల్లగా చూసి విద్యాబుద్ధులు ప్రసాదించాలని వేడుకున్నట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులతో పాటు సభ్యులు కోరుకున్నారు. ఈ వేడుకల్లో సంఘ సభ్యులైన బెనికె సురేష్, లిక్కి రవికుమార్, నాగుల నాగేందర్, పితిమి ఉమాశంకర్, పితమి ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సురేష్, ఎం.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రెండ్షిప్ డే

భీమదేవరపల్లి ప్రభాతవార్త: ముల్కనూర్‌లో స్నేహితులు ఫ్రెండ్షిప్ డే ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవ సందర్భంగా స్నేహితులందరూ ఉన్నత విద్యను అభ్యసించి వివిధ వృత్తుల్లో స్థిరపడి ప్రతి ఏటా స్నేహితులు కలుసుకోవడం స్నేహితుల రోజు రుపుకోవడం ఆనవాయితీగా మారింది. స్నేహబంధం ఏర్పడినప్పుడు ఒకరికొకరం తోడు ఉండుకుంటూ భవిష్యత్తులో కూడా కష్టసుఖాల్లో కలిసి ఉంటామని ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టుకొని హామీ ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనాధ్ కృష్ణ, రాజేష్, రాజు తదితరు స్నేహితులందరూ సంతోషంగా జరుపుకున్నారు.






## ఎమ్మెల్యే నాయిని చొరవతో రిలే నిరాహార దీక్షలు విరమణ

ప్రభాతవార్త- సుబేదారి:



గత ఐదు రోజులుగా హనుమకొండలోని అంబేద్కర్ జితేందర్‌సింగ్‌నగర్‌లోని డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కోసం అక్కడి స్థానికులు రిలే నిరాహా దీక్షలు చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ ఆ దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలియజేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే నాయిని రాజేంద్రరెడ్డితో వీడియాఓ కాల్ ద్వారా దీక్ష చేస్తున్న ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఖచ్చితంగా నెల రోజుల లోపలే పంపిణి చేస్తాం అని హామి ఇచ్చారు. ఎమ్మెల్యే స్పష్టమైన హామీతో నిరాహార దీక్షను తోట పవన్ నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు.

## స్వచ్ఛదనం- పచ్చదనం విజయవంతం చేయాలి

### ఎంపిడివో పెద్ది అంజనేయులు

పరకాల, ఆగస్టు 4, ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛధనం- పచ్చదనం విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది అంజనేయులు కోరారు. శనివారం పరకాల మండలం నాగారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛధనం-పచ్చదనం అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంజనేయులు పాల్గొని విజేతలకు స్వంతంగా బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 5 నుండి స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరు. పరిసరాలు పచ్చగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్యవంతంగా, పరిసరాలను అందంగా తీయారు చేయడానికి వీలైనంత అవకాశం ఉన్నచోట చెట్లను నాటాలని ఉదోభదించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామాని సాంబయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దగ్గు తిరుపతిరావు, ఉపాధ్యాయులు బాసాని రాజు, రాజేందర్, రజిత, రాజారమని, మేనకా, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ త్వరలోనే రేషన్ కార్డులు



పరకాల, ఆగస్టు 4, ప్రభాతవార్త: గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డు లేక నిరుపేదలు ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నేడు అర్హులందరికి రేషన్ కార్డుల పంపిణికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎస్సీ సెల్ ఉమ్మడి పరకాల మండల అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి పేర్కొన్నారు. క్యాబినేట్ ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు. నిరుపేద కుటుంబాల్లో అతి కీలకంగా ఉపయోగపడే రేషన్ కార్డులు లేక చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి త్వరలోనే రేషన్ కార్డులు అందుతాయని ఆయన సూచించారు. అన్నదాతల నడ్డి విరిచేందుకు గత పాలకులు ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు భూమాతగా మారుస్తూ క్యాబినేట్ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. ఇకపై అన్నదాతల భూ సమస్యల పరిష్కారానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించుకోవచ్చునని ఆయన సూచించారు.

# సమ్మక్క సారలమ్మ సన్నిధిలో ఆధ్యాత్మికత వెల్లు విరియాలి : మంత్రి సీతక్క





**ములుగు జిల్లా, ఆగస్టు 04, ప్రభాతవార్త :**
మేడారం ఐటిడిపి గెస్ట్ హౌస్‌లో సమ్మక్క సారలమ్మ 2024 మేడారం జాతర నిర్వహణ ఖర్చులు, మేడారం అభివృద్ధి కార్యాక్రమాలపై మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఐటిడిపి, పి.ఓ. చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్, జిడిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డిఓ కే. సత్యాపాల్ రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించినారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో క్యూలైన్స్‌పై షెడ్స్ నిర్మాణం చేపట్టాలని, గిరిజన పూజారుల నుంచి అభ్యంతరాలు తలెత్తితే వారికి అర్ధమయ్యేలా పిపిటిల ద్వారా వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. వర్షాకాలం తర్వాత అక్టోబర్ మాసం నుంచి పనులు సాఫీగా జరుగుతాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతర విశిష్టతను తెలియజేసేవిధంగా పనిచేయాలన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని మేడారం జాతరకు వచ్చే భక్తులకు అణువణువునా సమ్మక్క సారమ్మ దేవతల ఆధ్యాత్మిక కనబరిచే విధంగా ఈ ప్రాంతాన్ని రూపొందించాలని, జంపన్న వాగు పరిసర ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయాలని, మేడారం జంపన్న వాగు పరివాహక ప్రాంతం చుట్టూ చెట్ల పెంపకం, పార్క్ ్స, హట్స్ ఏర్పాట్లకు సంబంధించి సలహాలు సూచనలు అందించాలని తెలిపారు. రాబోయే జాతరలో మహా అద్భుతాన్ని సమ్మక్క - సారలమ్మ సన్నిధిలో ఆవిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. గత జాతరలో జరిగిన లోపాలను సమస్యలను దృష్టి ఉంచుకొని అలాంటివి మళ్లీ పునరావృతంకాకుండా చూసుకోవడానికి సమస్యలను పరిష్కరించడానికి వాటికి సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మేడారం ప్రాంతంలో సమ్మక్క సారలమ్మ స్మృతి వనం, క్యూలైన్ డెవలప్‌మెంట్, జంపన్న వాగు చుట్టూ పార్కింగ్ ఏర్పాటు చేయాలని, కాటేజెస్ నిర్మాణం, పార్కుల ఏర్పాటు వంటి అంశాలపై అధికారులతో సుదీర్ఘ రివ్యూసమావేశం జరిగినది. మేడారం అభివృద్ధిపై మంత్రి సీతక్క అధికారులకు దిశా నిర్దేశనం చేసారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థానిక మంత్రి సలహాలు సూచనలు ఆదేశాల ప్రకారం జిల్లా యంత్రాంగం కలిసికట్టుగా 2024 లో జరిగిన జాతరను విజయవంతం చేశారని అన్నారు. తాత్కాలిక అభివృద్ధి పనులు కాకుండా సమగ్ర అభివృద్ధి పనులు మేడారం ప్రాంతంలో జరగాలని వాటికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎండోమెంట్ అధికారులు అభివృద్ధి కోసం 28 ఎకరాల భూమిని అందించడం జరిగిందని, ఆ ప్రాంతంలో చేయాల్సిన అభివృద్ధి పనులు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. చారిత్రాత్మకమైన దేవుళ్ళ గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు చూపించే విధంగా మేడారంలో ఒక గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దానికి అందరూ సహకరించాలని కోరారు. అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో జరగాల్సిన అభివృద్ధి పనులపై పూజారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని మేడారం ప్రాంతానికి వచ్చే భక్తులకు పర్యాటకులకు మంచి ఆహ్లాదాన్ని కలిగించే వాతావరణాన్ని కల్పిస్తామని ఆమె పెర్కొన్నారు. గత జాతరలో ప్రభుత్వం 110 కోట్ల రూపాయలను అభివృద్ధిపనులు కోసం కేటాయించిందని. వాటిలో సివిల్ వర్క్ కు 66 కోట్లు, జాతర నిర్వహణకు 24 కోట్లను ఖర్చు చేడం జరిగిందని తెలిపారు. మరో 20 కోట్ల రూపాయలను ఇప్పుడు జరిగే అభివృద్ధి పనులు కోసం ఉంచామని బడ్జెట్ సమావేశాలలో ఐటిడిప బడ్జెట్ నుంచి మరో 50 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని వాటిని కూడా శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. మన నేషనల్ హైవేను సమ్మక్క సారలమ్మ కారిడార్‌గా అభివృద్ధి చేయాలని, వివిధ ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలలో జిల్లాలోని పర్యాటక కేంద్రాలు చారిత్రాత్మక ప్రదేశాల గూర్చి తెలిసే విధంగా, వచ్చే పర్యాటకులను భక్తులను ఆకర్షించే విధంగా చిహ్నాలు థీమ్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాకు వచ్చే పర్యాటకులు ఎక్కువగా ప్లాస్టిక్ వినియోగిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్లాస్టిక్ నిషేదంపై ఒక ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసి ప్లాస్టిక్ రహితంగా ఏర్పాటు చేస్తామని నిర్ణయిం తీసుకున్నామని అన్నారు. జాతరకు వచ్చే రహదారులకు ఇరువైపుగా పండ్ల చెట్ల పెంపకం చేపట్టాలని అదేవిధంగా రైతులకు పండ్ల చెట్ల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. జాతరకు వచ్చే రహదారుల ఎత్తు పల్లాలు లేకుండా సమాంతరం చేస్తూ రోడ్డు విస్తరించడం జరుగుతుందని, కల్వపల్లి, ఊరట్టం గ్రామం నుంచి వచ్చే రహదారిని 12 కోట్ల రూపాయల పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గద్దెల ప్రాంగణం నుంచి జంపన్న వాగు వరకు సిసి రోడ్డు నిర్మాణం కూడా త్వరలోనే జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

**స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం విజయవంతం చేయాలి... మంత్రి సీతక్క :**
నేటి నుండి ఆగస్టు 9వ తేదీ వరకు ఐదు రోజులు నిర్వహించనున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో అధికారులు తలుచుకుంటే ఏదైనా చేయవచ్చు అని నిరూపించే విధంగా కార్యక్రమాన్ని అద్భుంతంగా నిర్వహించాలని సూచించారు. అద్భుతంగా తీర్చిదిద్దిన గ్రామాన్ని ఆ గ్రామ ఇంచార్జీ అధికారికి స్వతంత్ర దినోత్సవం రోజున సత్కరించిడం జరుగుతుందని తెలిపారు. అధికారులకు ఎంత మంచిగా పనిచేస్తే అంత మంచి పేరు వస్తుందని అలాంటివారు చరిత్రలో నిలిచిపోతారని చేసిన పనికి తప్పకుండా ఫలితం ఏదో ఒక రూపంలో వస్తుందని, వెనుకబడ్డ ములుగు జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చి దిద్దడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్సీడీసిఎల్ మల్చూర్, ఎస్సీ ఆర్డబ్ల్యూఎస్ మల్లేశం, ఈఈ ఆర్ అండ్ బి వెంకటేష్, ఈ ఈ పంచాయతీ రాజ్ అజయ్ కుమార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ వీరభద్రం, ఎండోమెంట్ ఈఓ రాజేందర్ మండల ప్రత్యేక అధికారి డిఎం అండ్ హెచ్ఓ అప్పయ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి సూర్య కిరణ్ తాడ్వాయి తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో, సుమన వాణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేటలో పారిశుద్ధ్య చర్యలపై స్పెషలాఫీసర్ ఫోకస్

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: స్పెషలాఫీసర్, ఏపీఎం రవి**

ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త : గ్రామంలోని ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్య చర్యల స్పెషలాఫీసర్ రవి గ్రామస్థులకు సూచించారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్‌లు, డంపింగ్ యార్డు తదితర ప్రదేశాలలో చెట్లు, చెత్త చెదారం తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఇంచార్జ్ రవి ఆదివారం గ్రామ పంచాయతీ సిబ్బందితో చెత్తా చెదారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల బారి నుండి రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. దోమలు కుట్టటం వలన డెంగ్యూ, మలేరియా వ్యాధులు వస్తాయని ఆయన తెలిపారు. జ్వరం వస్తే వెంటనే అప్రమత్తమై గ్రామంలోని ఏఎన్ఎం సెంటర్‌లోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, కారోబార్ గోస్కుల లక్ష్మయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# మల్టిపుల్ అవార్డు విజేతగా లయన్ జైన రమేష్



**జనగామ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
లయన్స్ అంతర్జాతీయ సంస్థ విజేతగా జనగామ జిల్లాకేంద్రానికి చెందిన లయన్ జైన రమేష్ విజేతగా నిలిచారు. లయన్స్ అంతర్జాతీయ సంస్థ జిల్లా 320 మల్టిపుల్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని కేవీఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన అవార్డు కార్యక్రమంలో జనగామ జిల్లాలో చంపక్‌హిల్స్‌లో 365రోజులు ఉచిత అల్పాహార వితరణ చేసినందుకు గాను జనగామ జిల్లాకేంద్రానికి చెందిన జైన రమేష్ కి మల్టిపుల్‌స్థాయి అవార్డును ప్రధానం చేశారు. ఈసందర్భంగా మల్టిపుల్ విజేతగా నిలిచిన జైన రమేష్‌ను జనగామ జిల్లా 320ఎఫ్ లయన్ పెద్దలు తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వరరావు, పూర్వ జిల్లా గవర్నర్ కాసం అంజయ్య, ముచ్చ రాజిరెడ్డి, కన్న పరశురాములు, లయన్ పజ్జూరి గోపయ్య, లయన్ చిర్ర ఉపేందర్‌రెడ్డి, రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, కె.రాజశేఖర్‌రెడ్డి తదితరులు అభినందించారు. హెచ్ఎంకే ఫోటో

# వేం నరేందర్ రెడ్డిని కలిసిన రెడ్డి సంఘం నాయకులు



**హసన్ పర్తి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులో హసన్ పర్తి రెడ్డి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి రెడ్డి కులస్తుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో జరగనున్న నీట్ ఎంబీబీఎస్ కౌన్సిలింగ్‌లో ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్‌లను అమలు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా రెడ్డి సంఘానికి కావలసిన అభివృద్ధి నిధులను వెంట వెంటనే విడుదల చేసి వారి అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు ఓసీ జాక్ రాష్ట్ర అధ్యక్షుడు పాడి గణపతి రెడ్డి తెలిపాడు. వేం నరేందర్ రెడ్డిని కలిసిన వారిలో వీసం సురేందర్ రెడ్డి, ఎడెల్లి రాజిరెడ్డి, వెలుగట్టి రాజిరెడ్డి, తిప్పరి రాఘవరెడ్డి తదితరులు ఉన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన రాంపూర్ జట్టు

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 04, ప్రభాతవార్త:**
స్థానిక జెడ్పి హెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏటూర్‌నాగారం పోలీసులు ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆదివారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో మండలం నుండి మొత్తం 24 జట్లు తలపడగా, రాంపూర్, రొయ్యూరు జట్లు ఫైనల్‌కు చేరుకోగా, ఫైనల్‌లో రాంపూర్ జట్టు విజయాన్ని కవశం చేసుకుంది. రెండవ స్థానంలో రెండవ జట్టు నిలిచింది.



# ఎస్సీల సమగ్రాభివృద్ధికే వర్గీకరణ తీర్పు

-పెంబర్తిలో సీఎం

చిత్రపటానికి పాలాభిషేకం

జనగామ టౌన్, ఆగస్టు 4 (ప్రభాతవార్త) : ఎస్సీల సమగ్రాభివృద్ధికే సుప్రీంకోర్టు వర్గీకరణ తీర్పును వెల్లడించిందని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు గోదల వంశీధర్‌రెడ్డి అన్నారు. ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణలో సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని ప్రభుత్వ రంగాలలో అమలు చేయడం జరుగుతుందని తెలుపడం పట్ల ఆదివారం జనగామ మండలం పెంబర్తి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు గోదల వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను



సమర్థించడం హర్షణీయం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను, సుప్రీం తీర్పును సమర్థించడం ఇంతకుముందు ఇచ్చిన జాబ్ నోటిఫికేషన్లకు సైతం ఆర్డినెన్స్ జారీచేసి అమలు చేస్తామనడం అభినందనీయమన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా వర్గీకరణ అమలయ్యే విధంగా ఆర్డినెన్స్ కూడా తీసుకొచ్చి మాదిగ మాదిగ ఉపకులాలకు ఉద్యోగ విషయంలో న్యాయం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం సంతోషదాయకమన్నారు. జనాభా ప్రాతిపదికన షెడ్యూల్డ్ కులాలకు 18శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ప్రస్తుతం 15శాతం మలుపుతున్నాయన్నారు. 18శాతంలో మాదిగ ఇతర ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన ఆ ఫలాలు పొందే ప్రయత్నం చేస్తే అందరికి లాభం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో సంకటి యాదగిరి, పెంబర్తి మాజీ సర్పంచ్ ఉపాధ్యక్షులు అంబాల ఆంజనేయులు, అధ్యక్షులు శాగ పృథ్వీరాజ్ , యూత్ అధ్యక్షుడు ఆత్మకూరి భానుచందర్, బుర్రి మహేందర్, మల్లేష్, బంద్రు సిద్దులు, రాపాల కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

జనగామ కలెక్టర్, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :



జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నేడు (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5నుంచి 9వరకు నిర్వహించే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయం గమనించి వివిధ గ్రామాల నుంచి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చే ఒదుకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## తిరుమలలో ఫతేషాపూర్ భజన బృందం

- ప్రధాన అర్చకుల ప్రశంసలు

రఘునాథపల్లి, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :



రఘునాథపల్లి మండలంలోని ఫతేషాపూర్ శ్రీ అభయాంజనేయస్వామి ఆధ్యాత్మిక భజన బృందం తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్నారు. బృందం అధ్యక్షుడుహింగె మైసారావు ఆధ్వర్యంలో తిరుమలలో రెండురోజులపాటు ఆధ్యాత్మిక భజనలు చేసి ఆలయ ప్రధాన అర్చకులచే ప్రశంసలు పొందారు. ఈసందర్భంగా మైసారావు మాట్లాడుతూ తిరుమల ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు హరినామ సంకీర్తనలో తాము పాల్గొన్నామన్నారు. ఆదివారం హరిరామ సంకీర్తనలు ముగిసాక తిరుగు ప్రయాణమయ్యారు. ఆధ్యాత్మిక కళలను తెలుగు రాష్ట్రాలుప్రోత్సహించాలని కోరారు. ఆధ్యాత్మిక బృందం సభ్యులు పేర్వారం సుధాకర్, పేర్వారం రవీందర్,దుడుక యాదగిరి, గాజులపాటి నానాజీ, హింగె అరుణ, పేర్వారం ఊర్మిళాదేవి, ఇందిర పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

దేవరుప్పుల, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :



దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికిచెందిన పురోహితుడు మూటకోడూరు శ్రీనివాస్‌శర్మ శనివారం ఆకస్మికంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా బాధిత కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు పురుషోత్తం, మండల బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, నాయకులు తోటకూరి పాండుకృష్ణ, పాక్స్ డైరెక్టర్ ఆకవరం రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బోనగిరి నరసింహారెడ్డి, సైదుల్‌రెడినడ, మండల కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

చిల్పూరు, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :



చిల్పూరు మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు గంటె ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి శుభాష్, జిల్లా అధికార ప్రతినిధి తోకల సంపత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా బొజ్జపల్లి సుభాష్ మాట్లాడుతూ నష్కల్ నుంచి ఉప్పుగల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని, చిన్నపెండ్యాల బస్టాండ్ దగ్గర కాలినడకన వంతెన నిర్మాణం చేయాలని, అలాగే మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్‌కాలేజీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ గ్రామంలో కుక్కలు,కోతల నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రతీ గ్రామంలో మద్యంషాపులు పాఠశాలలకు, గ్రామానికి దూరంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, దోమలు, మురికి నీరు లేకుండా పరిశుభ్రత ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో నీటిసమస్య లేకుండా చూడాలని, విద్యుత్ తీగలకు చెట్లకొమ్మలు తగలకుండా అధికారులు తగినచర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే బీజేపీ ప్రతీ కార్యకర్త గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకవెళ్లడమే కాకుండా బీజేపీ అమలుచేసే ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజలమధ్యకు తీసుకవెళ్లి వివరించి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. సమావేశంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు బాల్నె శ్రీనివాస్, జిల్లా నాయకులు గుగులోతు మధు, పెద్దాల దిలీప్, మండల ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్రీనివాస్, ముక్కెర శ్రావణ్‌యాదవ్, కోశాధికారి కాదుగాయ రమేష్, మండల నాయకులు కోర్నెల్, కట్ల అనిల్‌కుమార్ ముదిరాజ్, దోరం శ్రీనివాస్, అశోక్, రాజేశ్వర్‌రెడ్డి, వేణు, రాజు, రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహితుల రోజు సంబరాలు

పాలకుర్తి, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ఆదివారం సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు తమ స్నేహితులకు హ్యాపీ ఫ్రెండ్‌షిప్‌డే శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్నేహం అంటే ఎంత గొప్పదో వివరిస్తూ స్నేహితులను కలిగి ఉన్న ప్రతీ ఒక్కరికి ఈసందర్భంగా స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలను తెలియచేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార్, పట్టణ కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నీరు వెంకన్న, ఎండి.సలీం, జలగం కుమార్, పెనుగొండ రమేష్, గాదెపాక ఎల్లయ్య, కమరపు సునీల్, గాదెపాక భాస్కర్, ఆకుల నాగరాజు, యాకూబ్, భాస్కర్, శ్రావణ్, నాగరాజు, శ్రీధర్, గజ్జి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్‌బాల్ మండల అధ్యక్షులుగా పోలాపెల్లి రంజిత్‌రెడ్డి

చిల్పూరు, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :



స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని సాయివైష్ణవి ఒకేషనల్ కళాశాలలో జరిగిన జనగామ జిల్లా షూటింగ్ బాల్ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా చైర్మన్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం చిల్పూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన పోలాపెల్లి రంజిత్‌రెడ్డిని షూటింగ్‌బాల్ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఊరడి సతీష్, ఉపాధ్యక్షులుగా అన్నెపుకుమార్, ప్రధాన కార్యదర్శిగా గోనెల అజయ్, ప్రధాన కార్యదర్శిగా బోగి రమేష్, కోశాధికారిగా ఉద్దెమారి హరీష్, ఇసి గా బండారి రాజేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కనకం రణదీప్, కందకొల్ల ఉదయ్‌కిరణ్, ఉద్దెమారి రాజు, కొట్టె శ్రీధర్ పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్‌గౌడ్

బచ్చన్నపేట, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :



అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి కొన్నె గ్రామానికి వచ్చిన చీర నరేష్‌ను కోడూరు శివకుమార్‌గౌడ్ పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబానికి భరోసా కల్పించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. అదేవిధంగా జీడి రవీందర్ ప్రమాదవశాత్తు గాయపడగా విషయం తెలుసుకుని అతడిని పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా బాధితులు నరేష్, రవీందర్ కోడూరు శివకుమా "గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. పిట్టల బాలరాజ్, కందుకూరి నవీన్, కురాము వెంకటయ్య, మహేందర్ పాల్గొన్నారు.

## తపాలసేవలను వినియోగించుకోవాలి

బచ్చన్నపేట, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :



బచ్చన్నపేట సబ్ పోస్టాఫీస్ పరిధిలో ఉన్న చిననరామన్‌చర్ల గ్రామంలో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా జనగామ వెస్ట్ సబ్‌డివిజన్ ఏఎస్‌పీ ముఖ్యఅతిథిగా పాల్గొని పోస్టల్ పథకాలపై అవగాహన కల్పించారు. రూ.550లకే 10లక్షల ప్రమాద బీమా, రూ.750లకు 15లక్షల ప్రమాద బీమా, 18సంవత్సరాల నుంచి 65సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు అర్హులని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భానుచందర్, ఎస్‌పీఎం బచ్చన్నపేట భాస్కర్, ఎంటల మల్లారెడ్డి, భిక్షపతి, బ్రాంచ్‌పోస్ట్‌మాస్టర్లు మానస, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, నాగయ్య, నవీన్, వీరన్న, మోషి, సుమ, కావ్యశ్రీ, రవి తపాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరూ అధైర్యపడవద్దు

పాలకుర్తి, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :



రైతులు ఎవరు కూడా అధైర్యపడవద్దని పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో సాగవుతున్నటువంటి పత్తి, వరిపంటల సాగు విస్తీర్ణానికి సరిపడా యూరియా మండలంలోగల ఎరువుల దుకాణాలలో ఉన్నదని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద 140టన్నుల యూరియా, ఎరువుల డీలర్లు, ఆగ్రోస్‌ల వద్ద 200టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని, రైతులు ఎవరూకూడా అధైర్యపడవద్దని తెలిపారు.

# స్నేహితుల దినోత్సవ సంబరాలు

నర్సంపేట, ఆగస్టు 4, (ప్రభాతవార్త)



అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి స్వగృహంలో తన స్నేహితులతో స్నేహితుల దినోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ స్నేహబంధం కన్నా ఈ సృష్టిలో ఏది సాటి రాదని, ఇలాంటి క్లిష్ట పరిస్థితులైన ఎదుర్కోవడానికి ఒక మంచి మిత్రుడు అవసరమని ప్రతి ఒక్కరు స్నేహభావంతో ఉండాలని కోరారు. స్నేహం వెలకట్టలేని అపూర్వ సంపదని డబ్బుతో చేయలేని అనేక పనులు స్నేహం ద్వారా పూర్తి చేయవచ్చని తెలిపారు. అందరికి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు గొర్రె రాధ, బత్తిని శిరీష, మండల కార్యదర్శి డి.రమాదేవి, సెక్టార్ లీడర్ ధనలక్ష్మి అంగన్వాడీ టీచర్స్, గౌసియా, ఉమాదేవి, సరోజన, వాణి, ఉమకళ పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## జాతీయ చేనేత దినోత్సవాన్ని విజయవంతం చేయండి

నర్సంపేట, ఆగస్టు 4, (ప్రభాతవార్త)



జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల ఆరవ తేదిన నర్సంపేటలోని ఎంఎఆర్ ఫంక్షన్‌హాల్‌లో జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చేనేత ఐక్యవేదిక వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండెం శివానందర్ తెలిపారు. ఈ సందర్భంగా శివానంద్ మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ దాదాపు 150కు పైగా చేనేత కార్మికులు ఉన్నారని, వారికి కనీసం ప్రభుత్వం నుండి ఎటువంటి సదుపాయాలు అందటం లేదని అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నర్సంపేట డివిజన్లోని చేనేత కార్మికులను సన్మానించుకొనున్నట్లు తెలిపారు. ఉదయం 10:00 నుండి సాయంత్రం 6గంటల వరకు సిరిసిల్ల పోచంపల్లి చేనేత వస్త్రాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

## ఆదివాసి ప్రపంచ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ఖానాపురం, ఆగస్టు 4, (ప్రభాతవార్త)

ఈ నెల 9న జరగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు గొంది నాగేశ్వరరావు అన్నారు. ఆదివాసి ప్రపంచ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న జరగబోయే కార్యక్రమం నర్సంపేటలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నుండి కొత్తగూడెం వెళ్లే దారి కొమురం భీం వరకు డోలీ వైద్యాలతో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా ర్యాలీ నిర్వహించాలని వివిధ గ్రామాల నుండి ఆదివాసీ యువత యువకులు వివిధ ఆదివాసీ గ్రామాల ఆదివాసులు వందల మంది తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దానసరి నర్సయ్య, గొంది నర్సయ్య, దసరా శ్రీకాంత్, గొంది కిరణ్, మల్యాల శ్రీను, కంగారు ఉపేందర్, కంగాల వెంకన్న, కంగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొదుపులతోనే ఆర్థికాభివృద్ధి

నర్సంపేట, ఆగస్టు 4, (ప్రభాతవార్త)

చిన్న చిన్న మొత్తాల్లో పొదుపులను అభివృద్ధి చేసుకోవడం ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని గౌరవ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ గోడిశాల మమత సదానందంగౌడ్ అన్నారు. ఆదివారం కౌండిన్య పొదుపు సంఘం ఒకటో మహాసభ ఐదు సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా జనగాం మల్లికార్జునగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ్యులందరు కలిసి సమిష్టిగా పొదుపు చేయడం వల్ల వారి వారి ఆర్థిక సమస్యలు తీరుతాయని సూచించారు. ప్రతి ఒక్కరు రుణాలను తీసుకోవడంతో నిర్ణిత సమయంలో చెల్లించి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మద్ది గణేష్‌గౌడ్ కోశాధికారి గోడిశాల సతీష్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు మంచిక దేవేందర్‌గౌడ్, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి గోడిశాల సంతోష్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మంచిక హరీష్‌గౌడ్, వార్డు సభ్యుడు గోడిశాల శ్రీను, బొట్టు పెద్ద గోడిశాల శ్రీనివాస్, మంచిక రవి, డైరెక్టర్లు వేముల వేణు, చుక్క రాజేందర్, మంచిక కుమారస్వామి, మద్ది రవి, కక్కెర్ల రవి, ఆకుల కేదారి, బత్తిని ప్రశాంత్, పెరుమాండ్ల శ్రీను, చింత రాజు సభ్యులు పాల్గొన్నారు.



## పెద్ది కృషితోనే మెడికల్ కాలేజ ప్రారంభం

### -బస్టాండ్ ఆవరణంలో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

నల్లబెల్లి, ఆగస్టు 4, (ప్రభాతవార్త)



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితోనే నర్సంపేట ప్రాంతానికి మెడికల్ కళాశాల మంజూరై తరగతులు ప్రారంభం అవుతున్నా సందర్భంగా నల్లబెల్లి బస్టాండ్ ఆవరణంలో బిఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేసి నర్సంపేట పట్టణానికి మెడికల్ కళాశాల మంజూరు కోసం మాజీ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లి నర్సంపేట ప్రాంతానికి మెడికల్ కళాశాల మంజూరు చేయించి, జీవో జారీ చేసిన ఒక సంవత్సరం వ్యవధిలోనే మెడికల్ కళాశాల ఏర్పాటుకు ఏనలేని కృషి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిదన్నారు. నర్సంపేట పట్టణానికి మెడికల్ కళాశాను తీసుకురావడంతో కృషి చేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డి దానికి సహాయపడిన హరీష్‌రావుకి, కేసీఆర్‌కి నర్సంపేట ప్రాంత ప్రజానీకం రుణపడి ఉంటుందన్నారు. ఈ కళాశాల వలన త్వరలో ప్రారంభం కానున్న జిల్లా ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు సేవ చేయుటకు ఎంతో అనుభవంతో కూడిన వైద్య విద్యార్థుల తోడ్పాటు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపిపి గందె శ్రీనివాస్‌గుప్తా, క్లస్టర్ ఇంచార్జి మామిళ్ల మోహన్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు స్యాతం శ్రీనివాస్, భూక్య బాలరాజు, మేర్గు చందర్, మాజీ సర్పంచ్‌లు నానబోయిన రాజారామ్‌యాదవ్, మామిళ్ల మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ మండల ఇంచార్జి బొట్ల పవన్, బొట్టు సాంబయ్య, గోనెల నరహరి, గుండాల కుమారస్వామి, మాజీ ఎంపిటిసిలు వైనాల వీరస్వామి, ఒడెల రవి, పొందేటి ప్రకాశం, మాజీ రైతు కోఆర్డినేటర్‌లు కొండ్రోజు వెంకన్న, వైనాల రమేష్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కాగితపు రాజేంద్రచారి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి గన్నారం అఖిల్, మాజీ కోఆప్షన్ మెంబర్ నన్నే సాహెబ్, పార్టీ ముఖ్య నాయకులు పాండవుల రాంబాబు, నాగెల్లి శ్రీనివాస్, బూస సదయ్య, గుండాల చంద్రమౌళి పాల్గొన్నారు.

## వ్యవసాయ భూమిలో శివలింగ దర్శనం

నెక్కొండ, ఆగస్టు 4, (ప్రభాతవార్త)



మండలంలోని పనికర గ్రామంలో దళిత కాలనీ పక్కన చెరువు వెంకన్న వ్యవసాయ భూమిలో శివలింగం పగిలిపోయి ఉన్న రాతిలో సగం ఉన్న శివలింగం ప్రతిమ బయటపడ్డట్లు గ్రామస్తులు తెలిపారు. చెరుకు వెంకన్న మాట్లాడుతూ నా భూమిలో చెట్ల పొదలో ఉన్నదని అయితే తన భూమి పక్కన ఈసంపెల్లి భాగ్యలోఖ్య తన భూమిని చదును చేస్తున్న క్రమంలో ఈ శివలింగం బయటికి రావడంతో భాగ్యలోఖ్య తన భూమిలోకి నెట్టిందని ఆయన తెలిపారు. గ్రామస్తులు తండోపతండాలుగా వెళ్లి శివలింగానికి పూజలు చేస్తు కొబ్బరికాయలు కొడుతున్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఈ శివలింగాన్ని గ్రామంలో ఉన్న శివాలయంలోకి మార్చి అక్కడ ఏర్పాటు చేస్తే నిత్యం పూజలు చేసుకునే ప్రజలకు భక్తులకు అనుకూలంగా ఉంటుందని గ్రామస్తులు కోరుతున్నారు.

## సిద్దార్థలో ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 4 (ప్రభాతవార్త)



ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఆగస్టు మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని యువతి యువకులు, విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే స్నేహ బంధానికి గుర్తుగా ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు ధరించారు. అలాగే స్థానిక సిద్దార్థ గురుకుల విద్యాలయంలో కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలు జరుపుకున్నారు.

## సీసీ రవీందర్ కుటుంబానికి పరామర్శ

### -ఆర్థిక సహాయం అందజేత

నల్లబెల్లి, ఆగస్టు 4, (ప్రభాతవార్త)



మండలంలోని మేడపల్లికి చెందిన సెర్ప్ సిసి ఈలసాగరపు రవీందర్ ఇటీవల మృతిచెందాడు. కాగా రవి కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సహచర ఉద్యోగులందరు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిల్లా ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సేకరించిన రూ.43000 ఆర్థిక సహాయాన్ని రవి కూతురులకు అందజేయడం జరిగింది. ఈ పరామర్శలో జిల్లా ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు గద్దె అశోక్ సురేష్ లవకుమార్, గోలి కొమురయ్య, ఉమ్మడి జిల్లా డిపిఎం చంద్రశేఖర్, ఏపీఎంలు కిరణ్, ధర్మేందర్, వేణుగోపాల్, ప్రేమ్‌రాజ్, రవీందర్, సిసిలు, పద్మ, శ్రీలత, శోభ, శారద, సురేష్, రాజయ్య, కృష్ణమూర్తి కట్టయ్య, కొంగయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్దురాలి సంక్షేమంపై కుమారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు

నెక్కొండ, ఆగస్టు 4, (ప్రభాతవార్త)



కుమారులు తల్లి బాగోగులు పట్టించుకోక పోవడంతో విషయం తెలుసుకున్న పోలీసులు వారికి ఆదివారం వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మండలంలోని చంద్రుగొండ గ్రామంలో వడ్డే కొమురమ్మ(75) అనే ఆమెకి ఇద్దరు కొడుకులు పెద్ద కొడుకు పరమేశ్వర్, చిన్న కొడుకు కుమారస్వామి అనువారు ఆమె తల్లిని బాగోగులు చూసుకోవడం లేదని దానిపైన చంద్రుగొండ గ్రామాన్ని సందర్శించి వాళ్ల ఇంటికి కొడుకులకు, కోడళ్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కొమురమ్మ బాగోగులు చేసుకోవడంతో పాటు ఆమెకు తగిన వైద్య సదుపాయాలు కల్పించాలని వారిని హెచ్చరించారు.

# వర్గీకరణతో మాదిగ కులస్తులకు న్యాయం

భూపాలపల్లి, ఆగస్టు04, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలపటం వలన మాదిగ కులస్తులకు ఎంతో న్యాయం జరుగుతుందని భూపాలపల్లి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ గడిపె చక్రపాణి అన్నారు. పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం బ్రాంచీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిధిగా సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎంవి రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణమాదిగ 30 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేసినందున గుర్తించిన సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సూచించటం జరిగిందన్నారు. గత 30 ఏళ్లుగా మాదిగలను ఏకతాటిపైకి తీసుకువచ్చి అనేక పోరాట, ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఫలితంగా ఈనెల 1న సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల ధర్మసానం ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలమైన తీర్పు ఇవ్వటం పట్ల ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ స్వాగతిస్తుందన్నారు. ఎస్సీ కులంలో ఉన్నటువంటి 59 కులాల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడు అసోసియేషన్ కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ సమావేశంలో ఏరియా చీఫ్ ఆర్గనైజర్ ఒరం లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ డి సంజీవరావు, సురిమిళ్ల శ్రీనివాస్, రోంటాల రవి, రేణుకుంట్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రైవేట్ వ్యాపారాలు?

## చిట్టీల పేరుతో అక్రమ దందా

పరకాల- ప్రభాతవార్త:

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైంది. అటువంటి వృత్తిలో ఉన్న టీచర్లకు, లెక్చరర్లకు సమాజంలో గౌరవ మర్యాదలకు ఏ మాత్రం కొదవ లేదు. అందులోనూ ప్రభుత్వ ఉపాధ్యాయులు అంటే మరీ ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ టీచర్లు, అంటే ప్రత్యేకం గౌరవంతో పాటు స్థానికంగా నైనా... వారు పని చేసే చోట అయినా అపార నమ్మకం, గౌరవ మర్యాదలు లభిస్తాయి. అటువంటి ఉన్నత ఉద్యోగంలో ఉన్న కొంత మంది ప్రభుత్వ టీచర్లు వృత్తి ధర్మాన్ని వీటి స్వం ఎదుగుదలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రైవేటు దందాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దారి తప్పి విద్యార్థులను గాడిలో పెట్టే టీచర్లే ఇలా అక్రమ దందాలు చేస్తూ దారి తప్పుతున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. స్థానికంగా వారిపై ఉన్న నమ్మకాన్ని ఆసరాగా చేసుకున్న కొంత మంది టీచర్లు రూల్స్‌కు విరుద్ధంగా ప్రైవేటు దందాలు చేస్తున్నారనేది బహిరంగ రహస్యమే అని చెప్పాలి. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే ఇటువంటి కొంత మంది గవర్నమెంట్ టీచర్లు వ్యవహరిస్తున్న తీరు మాత్రం వివాదాస్పదమవుతుంది.

-ప్రైవేటు దందాలే ఎక్కువగా....

కొందరు ప్రభుత్వ టీచర్లు కాసుల కక్కుర్తి కోసం ప్రైవేటు వ్యాపారుల బాట పడుతున్నారు. ఊరూరా జోరుగా సాగుతున్న చిట్టీల వ్యాపారంలో సగానికి పైగా నిర్వాహకులు ఈ టీచర్లే ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగులు కావడంతో చీట్టీలు వేసేందుకు జనం నమ్మకంతో ముందుకు వస్తున్నారు. వాస్తవానికి చిట్టీలు నిర్వహించుకునే వారు ముందుగా చిట్‌ఫండ్స్ యాక్ట్ 1982 ప్రకారం జిల్లా చిట్స్ రిజిస్ట్రార్ శాఖ నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది. కానీ ఎటువంటి అనుమతులు లేకుండానే చిటీల వ్యాపారం నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా మరి కొందరు గవర్నమెంట్ ఉపాధ్యాయులు రియకల్ ఎస్టేట్ వ్యాపారంలో దూసుకెళుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి బంధువులే టార్గెట్‌గా వ్యాపారం నిర్వహిస్తూ అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనిపిస్తున్నారు. ఇవి మాత్రమే కాకుండా వడ్డీ వ్యాపారాలు సైతం చేస్తున్నట్లు తెలుస్తోంది.

-ప్రైవేటు పాఠశాలల్లో పెట్టుబడుదారులు...?

ప్రభుత్వ ఉపాధ్యాయులు బినామీల పేరుతో ప్రైవేటు స్కూల్స్ నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లను పెంచాల్సిన బాధ్యతను మరిచి వారికున్న పలుకుబడితో సొంత స్కూళ్లలో అడ్మీషన్లు పెంచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి వారికి కొంతమంది రాజకీయ నాయకుల అండదండలు కూడా తోడవడంతో మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా వీరి వ్యాపారం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటువంటి స్కూళ్లలో నిబంధనలకు విరుద్ధంగా నోట్‌బుక్స్, టెక్స్ బుక్స్, యూనిఫామ్ వంటివి ప్యాకేజీ రూపంలో అమ్ముతున్నట్లుగా సమాచారం. అయితే ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికి చూసిచూడనట్లు వ్యవమరిస్తున్నారే ఆరోపణలు ఉన్నాయి.

**యూనియనట్ల ముసుగులో స్కూళ్లకు డుమ్మా...**

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంలో యూనియన్ల పాత్ర అత్యంత కీలకమైంది. విద్యాశాఖలో యూనియనట్లు ఏక్కువగానే ఉండగా ఈ సంఘాలు అన్ని ఎక్కువగా సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తూ వస్తున్నాయి. అయితే కొంత మంది ఉపాధ్యాయులు ఈ సంఘాల ముసుగులో పాఠశాలలకు డుమ్మా కొడుతున్నట్లు తెలుస్తోంది. యూనియనట్ల పేరు చెప్పి కనీసం పాఠశాలల వైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు ఉన్నాయి. ఒకవేళ వచ్చినా థంబ్ వేసి వెళ్లిపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇలా సంఘాల ముసుగులో చదువులు చెప్పడం మానేసి సొంత వ్యాపారాల్లో బిజీ అవుతున్నారు. ఇటువంటి సంఘటనలపై విద్యార్థి సంఘాల నాయకులు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# గీత కార్మికునికి తీవ్ర గాయాలు

పరకాల, ఆగస్టు 4, ప్రభాతవార్త



తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికునికి గాయాలైన సంఘటన శనివారం సాయంత్రం పరకాల పురపాలక సంఘం విలీన సీతారంపురం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సీతారాంపురం గ్రామానికి చెందిన బండి మహేందర్ రోజువారి వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారీ కిందపడడంతో చేతలకు, కాళ్లకు కడుపులో గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం పరకాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.


# స్నేహితునికి శ్రద్ధాంజలి

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



కొప్పూరు గ్రామంలో స్నేహితునికి స్నేహితుల శ్రద్ధాంజలి ఘటించారు. ఆదివారం ఇటీవల ఎమ్మార్పీఎస్ నాయకుడైన రేణిగుంట బిక్షపతి హఠాత్ మృతి చెందగా స్నేహితుల దినోత్సవం రోజు స్నేహితులు స్నేహితుడి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్‌ల ప్రసాద్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, కొత్త సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

# టీబీజీకేఎస్ కేటికే 6 ఫిట్ కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, ఆగస్టు04, ప్రభాతవార్త





తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గని ఫిట్ కమిటీ ఎన్నిక జరిగినట్లు బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య తెలిపారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఫిట్ సెక్రటరీగా సురేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా రవితేజలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కేంద్ర కమిటీ నాయకులు గౌరిపతిశర్మ, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, నాయకులు బాసనపల్లి కుమారస్వామి, అన్నాడి మల్లారెడ్డి పాల్గొన్నారు.

# ఈనెల 6న గద్దర్ ప్రధమ వర్ధంతి సభ

భూపాలపల్లి, ఆగస్టు04, ప్రభాతవార్త



ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రధమ వర్ధంతి సభను జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో ఈనెల 6న నిర్వహించటం జరుగుతుందని నిర్వాహణ కమిటీ సభ్యులు గాజర్ల అశోక్ తెలిపారు. పట్టణంలోని భారత్ పంక్షన్‌హాల్‌లో ఆదివారం కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6న కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటలకు జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం అంబేద్కర్‌కు పూలమాల వేసి అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించటం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు భారత్ పంక్షన్ హాల్‌లో స్మారక సభ ప్రారంభించటం జరుగుతుందని, ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి హాజరు కానున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంకు అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఈర రాజమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన తంగళ్ళపల్లి రమేష్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండలం కేశవపూర్ గ్రామంలో మరణించిన ఈర రాజమ్మకు ఆదివారం పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేషన మాట్లాడుతూ.. ఈర రాజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుమారుల కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర రమేష్, మాజీ అధ్యక్షులు ఇనుగాల సుధాకర్, ఇనుగాల శ్రీనివాస్, ఈర దయాకర్, సీనియర్ కాంగ్రెస్ పోల అశోక్, గ్రామ ఉపాధ్యక్షులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎల్తూరి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి వాటిని సంరక్షించండి

**-పర్యావరణాన్ని భావి తరాలకు అందించాలి**

**-హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న**



మహబూబాబాద్,ఆగస్టు4,ప్రభాతవార్త

ప్రజలందరు విదిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని భావితరాలకు అందించాలని హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఇందిరానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సదస్సులో స్థానిక మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్నతో కలసి వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం దృష్ట్యా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. చెట్లు లేకపోవడంతో సరైన వర్షాలు పడక భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని రానున్న రోజుల్లో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. నేటితరం పర్యవరణాన్ని పరిరక్షించకపోతే భావితరాన్ని నిశనం చేసిన వారం అవుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వన ప్రేమికులను ఆదుకోవాలని కోరారు. వన ప్రేమికుల వారి పిల్లలకు కార్పోరేట్‌స్థాయిలో ఉచిత విద్యను అందించాలని, ఇల్లులేని వారికి స్థలం ఏర్పాటు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. వనప్రేమికులు అనారోగ్యం బారిన పడితే ప్రభుత్వమే బరించాలన్నారు. ఈ సందర్భంగా వన ప్రేమికుల కమిటీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం వివిధ జిల్లాల నుండి వచ్చిన వనప్రేమికులకు అవార్డులు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సదస్సులో మొక్కల వెంకటయ్య, డాక్టర్ నర్మద, వీరస్వామి, అప్పలయ్య, మార్నేని కిరణ్ పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## బండి కుటుంబానికి మాజీమంత్రి పరామర్శ

కురవి,ఆగస్టు4,ప్రభాతవార్త



మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన బండి అనిల్‌రెడ్డి కుమారుడు బండి రోహిత్‌రెడ్డి ఇటీవల అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాధంలో మరణించాడు. విషయం తెలుసుకున్న మాజి మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి, బండి లక్ష్మారెడ్డి, అనిల్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, బోడ శ్రీను, మల్లేష్‌యాదవ్, జంగిలి శంకర్‌లు ఉన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

మహబూబాబాద్,ఆగస్టు4,ప్రభాతవార్త

నేడు జిల్లాలో క్షేత్రస్థాయిలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఉన్నందున ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరకాస్తుదారులు సోమవారం కలెక్టరేట్‌కు ధరఖాస్తులతో రావోద్దని సూచించారు.

## వయనాడ్ బాధితులకు అండగా నిలవాలి

గార్ల, ఆగస్టు4 ప్రభాతవార్త:




కేరళరాష్ట్రంలో ప్రకృతి ప్రళయానికి వందలాది కుటుంబాలు మృత్యువాత పడటమే కాక వేలాదికుటుంబాలు నిరాశ్రయులైనరని బాధితకుటుంబాలకు తమవంతు ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. ఆదివారం స్థానిక మంగపతిరావు భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు మండలకేంద్రంలో అట్టహాసంగా నిర్మించిన 30పడకల ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు లేకపోవడంతో ఒకవైపువిషజ్వరాల భారినపడి సరియైన వైద్యం అందక అనేక మంది అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, జిల్లాఅధికారులు ఆసుపత్రిని సందర్శించి వెళ్ళారే తప్పా వైద్యుల నియామకంలో నిర్లక్ష్యం వహిస్తు రోగుల అవస్థలకు కారకులవుతున్నారని సూచించారు. మండలంలో ప్రధాన సమస్య పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జినిర్మాణం చేపట్టక వర్షాకాలంలో యేండ్ల తరబడి సమీప పంచాయితీల గ్రామాలకు చెందిన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా పాలకులు పట్టించుకున్న పాపానపోవడంలే దన్నారు. ప్రత్యేక అధికారల పాలనలో గ్రామపంచాయితీలలో పిరశుద్ధ్యం లోపించి ప్రజలు విషజ్వరాల భారినపడి మూలుగుతున్నారని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కబ్జాకు గురైన గార్ల పెద్దచెరువు శిఖంభూములను వెలికితీసి ట్రంచ్ ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో గృహజ్యోతి, గ్యాస్‌సబ్సిడీ ధరఖాస్తులలో అధజకారుల తప్పిదంవలన నష్టపోయిన లబ్దిదారులకు న్యాయం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధజహామీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కందునూరి కవిత, భూక్య హరినాయక్, ఇమ్మడి గోవిందు, అలవాల సత్యవతి, మల్లెల నాగమణి, అంబటివీరస్వామి, తాళ్ళపల్లిరమా, బాగం లోకేశ్వరావు, చింతమౌనిక, కైబాబు, కుంటరామకృష్ణ, తదితరులున్నారు.

## యూత్‌కాంగ్రెస్ అద్యక్షుల బరిలో నవీన్‌యాదవ్

గార్ల, ఆగస్టు4 ప్రభాతవార్త:



గార్ల మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుల బరిలో గుడిచుట్టు నవీన్ యాదవ్ ఉన్నట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈనెల 5వ తేది నుండి సెప్టెంబర్ 5వ తేది వరకు యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరుగుతాయని, అందుకు మండల యూత్ అద్యక్షుల బరిలో ఉన్నట్లు అత్యదిక ఓట్లు వేసి గెలుపు సహకరించాలని ఆయన కోరారు.

## మురుగు కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారం

చెన్నారావుపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త



మురుగా కాల్వలో చెత్తాచెదారం పేరుకుపోయి వ్యాదుల భారిన పడుతున్నామని మండల కేంద్రం చెన్నారావుపేట వాసులు వాపోతున్నారు. స్థానిక ప్రధాన కూడలి ఉప్పరపల్లి మార్గంలో రోడ్డుకు ఇరువైపుల మురుగు కాల్వలు ఉన్నాయి తప్పా వాటిని ఏ రోజు కూడా శుభ్రం చేసిన దాఖలాలు లేవన్నారు. దీంతో కాల్వల్లో చెత్తాచెదారం పిచ్చిమొక్కలు మట్టి పేరుకుపోయిందన్నారు. ఇటీవల కురుస్తున్న ముసురు వర్షాలకు నీరు నిలిచి దుర్వాసన వస్తుందన్నారు. నీళ్ల బయటికి వెళ్లక చెత్తాచెదారం నిండిపోయిందన్నారు. దీంతో దోమలు, ఈగలు వృద్ధి చెందిన వ్యాదుల భారిన పడుతున్నామన్నారు. మురుగు కాల్వలు అద్వానంగా ఉన్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇదే పరిస్థితి ఉంటే రానున్న రోజుల్లో పారిశుద్ధ్య లోపంతో మరెన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ కానీ, అధికారులు కాని స్పందించి మురుగు కాల్వను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి ఆర్థికచేయూత

గార్ల, ఆగస్టు4 ప్రభాతవార్త:

మండల పరిధి మర్రిగూడెం పంచాయితీ పూసలతండా గ్రామానికి చెందిన భూక్య శివలాల్ హన్మకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. గతనెలలో అనారోగ్యంతో శివలాల్ మరణించగా హన్మకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ బి.ప్రసాద్ ఆదివారం పూసలతండా గ్రామానికి వచ్చి మృతుడు విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించి తల్లిదండ్రులకు 20వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈసందర్భంగా అద్యాపకులు మాట్లాడుతు విద్యార్థి కుటుంబం పేదరికంలో ఉండి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా కొడుకు శివలాల్‌ను కష్టపడి చదివిస్తు కూడ ఎదిగిన కొడుకును పోగొట్టుకున్నారి ఆవేధన వ్యక్తం చేశారు. తమప్రగాఢ సానుభూతి సంతపాపన్ని తెలిపి అధైర్యపడోద్దని మనోధైర్యంగా ఉండాలని ధైర్యం అందించారు. ఎదిగిన కుమారిడి పోగొట్టుకొని దు:ఖసాగరంలో మునిగిన కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు ఆర్థికంగా ఆదుకొని భరోసాగా నిలవాలని కోరారు. తమ కళాశాలలో చదువుకుంటు అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్, అద్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## గాంధీజికి ఘన నివాళులు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు4,ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధులు, వారసుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయం ప్రాంగాణంలో ఉన్న గాంధీజి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి నెల మొదటి ఆదివారం ఉదయం 10గంటల 10నిమిషాలకు అమరవీరులకు ఘన నివాళులు ఇవ్వాలనే పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర్య సమరయోధులు గార్లపాటి నర్సింహారెడ్డి, జిన్న నర్సమ్మ, వారసుల సంఘం ప్రతినిధులు రవీంద్రగుప్తా, సింగు రమేష్, ముత్తిలింగం, సంజీవరెడ్డి, హన్మంతు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జోజిపేట నారాయణతండాలో ఇల్లు దగ్ధం

చెన్నారావుపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త



నిప్పురవ్వ రగిలి ఇల్లు దగ్ధమైన సంఘటన మండలం లోని జోజిపేట నారాయణతండా గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితు రాలు అందించిన వివరాల ప్రకారం సంద ఈరవ్వ(75) కూలీ నాలీ చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తుంది. ఇదే తరుణంలో ఆదివారం తనకు న్న నామమాత్రపు రేకుల ఇంటిలో వంట పని ముగించుకుంది. అనంతరం ఇంటిలో కరెంటు ప్రాబ్లం ఉండి విద్యుత్ సరఫరా కావట్లేదని ఎవరినైనా పిలిచి బాగు చేపించాలనే క్రమంలో బయటికి వెళ్లింది. వంట చేసుకొని కట్టెల పొయ్యిలో మిగిలి ఉన్న నిప్పురగులుకొని ఇల్లంతా దగ్ధమైన బట్టలు, వంట సామాగ్రితో సహా 4500 రూపాయలు కాలి బూడిద అయినట్లు తెలిపింది. ఉన్న ఒక్క కొడుకు హైదరాబాదులో ఉండటంతో నివాసం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో బాధితురాలు ఉండిపోయింది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంది.

# సృష్టిలో స్నేహబంధం గొప్పది

తొర్రూరు,ఆగస్టు 04,(ప్రభాతవార్త)

సృష్టిలో స్నేహబంధం ఎంతో గొప్పదని తొర్రూరు సిఐ సంజీవ,డాక్టర్ కే.రాజేందర్ రెడ్డిలు అన్నారు.ఆదివారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో తొర్రూరు స్నేహ బృందం ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఒకరి ఒకరికు ఫ్రెండ్‌షిప్ బాండ్‌లు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి మాట్లాడుతూ స్నేహం విలువ ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నప్పుడు ఆ స్నేహబంధం ఎంత విలువైనదో తెలుస్తుందని, నిస్వార్థ బంధం ఒక్క స్నేహం మాత్రమే అని అన్నారు.మిత్ర బృందం గత 10 సంవత్సరాల నుండి అన్ని వర్గాల స్నేహితులతో



నిర్వహించడం ఎంతో ప్రశంసనీయం అన్నారు.మానవ సంబంధాలలో రక్త సంబంధం కన్నా సేహ బంధం గొప్పదని తారతమ్యలను చూపదని సమానత్వం ను లోకానికి చాటుతుందని,మానవ జీవిత చరమాంకం లో ఆదుకునేది స్నేహం మాత్రమే అన్నారు.చెడు స్నేహాలను చేయొద్దని యువతను కోరారు. జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,స్నేహితుల దినోత్సవ కమిటీ కల్లూరి నాగేంద్ర చారి గోపారపు నాగేశ్వర్‌రావు, దామెర సరేష్ దేవరకొండ క్రిష్ణ ప్రసాద్, శ్రీరామ్ రాజమౌళి,రాగి శ్రీనివాస చారి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్,తోట శ్రీనివాస్ చిదిరాల శ్రీనివాస్,లైన్స్‌క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ పెద్దగాని సోమయ్య యూకూబ్ రెడ్డి, నాగేశ్వర రావు మీడియా మిత్రులు వజినపల్లి అనిల్,ఇమ్మడి రాంబాబు,వినోద్ రెడ్డి, అశోక్ రెడ్డి,రాము,అమిర్ ఉపేందర్, శ్రీనివాస్, కందుకూరి రాజు సోమేశ్వర చారి, కృపాకర్ రాజు చిట్యాల వెంకన్న,అన్వర్ రామగిరి భాస్కర చారి,స్నేహితులు పాల్గొన్నారు.

## నామలపాడు ఏకలవ్య రెసిడెన్షియల్‌లో వసతుల కరువు

బయ్యారం,ఆగస్టు4,(ప్రభాతవార్త)



మండలంలోని కోట్లు ఖర్చుచేసి ఏజెన్సీలోని స్థానికులకు నాణ్యమైన విద్య అందించే ఉద్దేశ్యంతో కేంద్రం ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించినా పాలకులు వాటిలో కనీస మౌళిక వసతులు కల్పించకపోవడంతో ఏకలవ్య పాఠశాలలోని విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారింది. వివరాల్లోకి వెళితే బయ్యారం మండలం నామలపాడులోని ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలకు 2016లో సుమారు 10కోట్లతో నిర్మాణం చేసి 2022లో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము వర్చువల్ విధానంలో ప్రారంభించారు. నిర్మాణం చేసిన గుత్తేదారులు అక్కడ మౌళికవసతులైన నీరు, భోజన వసతి సముదాయం లేకపోవడంతో ప్రారంభ సమయం నుండి నేటి వరకు అందులు విద్య అభ్యసిస్తున్న విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు నానా అవస్థలు పడుతున్నారు. త్రాగేందుకు నీరు లేక ట్యాంకర్లతో నీటిని సప్లై చేసుకుంటున్న ఆ నీరు 500మంది విద్యార్థులు గల పాఠశాలలో సరిపోక నీటి కోసం ఏకరువు పెడుతున్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు చేసినా సాంకేతిక కారణాలతో వాటర్ రావడం లేదని విద్యార్థులు తెలిపారు. ఇప్పటికైనా స్పందించి మౌళిక సదుపాయాలు కల్పించాలని వారు కోరుతున్నారు.

## గొప్పలు చెప్పడం కాదు, హామీలను అమలు చేయండి

తొర్రూరు,ఆగస్టు 04,(ప్రభాతవార్త)



ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన హామీలను తుంగలో తొక్కి గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమని పాలకుర్తి నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు.ఆదివారం డివిజన్ కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో అర్బన్ పార్టీ అధ్యక్షుడు అలిసేరి రవిబాబు అధ్యక్షత నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తన సొంత డబ్బులతో ముప్పై కిలోమీటర్ల కాల్వలు తవ్విస్తానని అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు ఆడిందని,కేవలం రెండు కిలోమీటర్లు తవ్వించి ఇలా ప్రచారం చేసుకోవడం సరికాదని,విమర్శించారు.వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తానని చెప్పి దోపిడికి తెలలేపిన యశస్విని రెడ్డి,ఎర్రబెల్లి దయాకర్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని దుమ్మెత్తి పోసిన ఎమ్మెల్యే,ఎర్రబెల్లి బాటలో పయనిస్తోంది అని ఆరోపించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినిలకు మరుగుదొడ్లు లేవని,వెంటనే ప్రత్యేక బొరవ చూపి మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్,జిల్లా,మండల నాయకులు పల్లె కుమార్,బొచ్చు సురేష్,అలిసేరి రవిబాబు,ఫైండ్ల రాజేష్,కిన్నెర యాదగిరి,గడల శేఖర్,గట్టు రాంబాబు,మంగళపల్లి యాకయ్య,కాగు నవీన్,గంధం రాజు,చెన్నోజు విజయ్‌కుమార్,పప్పుశెట్టి సంతోష్,నడిగడ్డ సందాప్,కుమ్మరికుంట్ల శివ,శీలం శ్రీనాథ్,నూకల నవీన్,చలపతి రాజ్,భాస్కర్,రాజు,వెంకటరత్నం,బబ్లూ పాల్గొన్నారు.

## చిన్ననాగారంలో వైద్య శిభిరం

నెల్లికుదురు/ఇనుగుర్తి, ఆగష్టు 4, (ప్రభాతవార్త)



నెల్లికుదురు పిహెచ్‌సీ ఆధ్వర్యంలో ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామ ప్రజలకు విషజ్వరాలు ప్రబలుతున్నాయనే గామ ప్రజల విజ్ఞప్తి మేరకు ఆదివారం ప్రత్యేక వైద్య శిభిరాను నిర్వహించినట్లు నెల్లికుదురు పిహెచ్‌సీ డాక్టర్ నందనాదేవి తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....గ్రామంలో విషజ్వరాలు రావడానికి కారణాలను పరిశీలించడంలో బాగంగా గ్రామంలో వలు వీదులను,ఇండ్లను పరిశీలించడంతో పాటు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు చేస్తు జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి సుధీర్‌రెడ్డి,అస్పత్రి సిబ్బందితో కలిసి డ్రైడే కార్యక్రమాలను నిర్వహించామని,డెంగ్యు పాజిటివ్ ఇండ్లలో సంబంధిత ద్రావణాన్ని స్ప్రే చేయించామన్నారు.సీజనల్ వ్యాదులు రాకుండా ఉండేందుకుగాను ఇంటిని,ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహణ కల్పించామన్నారు.గ్రామంలోని ముత్యాలమ్మ గుడి ఆవరణలో, గ్రామ పంచాయతీ ఆవరణలో 2 ప్రదేశాల్లో వైద్య శిభిరాలను నిర్వహించి 72మంది రోగులను పరిక్షించి ఉచిత మందులను అందచేసినట్లు తెలిపారు. పిడిఎంఒ డాక్టర్ వెంకన్న,ఎంఎల్‌ఎచ్‌పి సంధ్యారాణి, వినీత్, ఎచ్‌ఈఒ యాకయ్య,సూపర్‌వైజర్లు వసంతకుమారి, ఏఎన్‌ఎంలు పద్మ, వవంత,యాకయ్య,అశాలు ఉపేంద్ర, భాగ్యమ్మ, విజయ, వల్లి,రే ణుక,అరుణ అస్పత్రి సిబ్బంది అశోద బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చైన్‌స్నాచింగ్ నేరంపై సీఐ మహేందర్‌రెడ్డి విచారణ

పాలకుర్తి, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో బట్టు ఆగమ్మకు చెందిన తులం బంగారు నల్లపూసల గొలుసును గుర్తుతెలియని వ్యక్తి చోరికి పాల్పడినట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ లక్ష్మీప్రసన్నకుమార్‌తో కలిసి సీఐ మహేందర్‌రెడ్డి ఆదివారం గ్రామస్తుల సమోంలో నేరం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి బాధితులను, ఇరుగుపొరుగు వారిని విచారించారు. అనంతరం కేసు నమోదు చేసి నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# టియుడబ్ల్యూజె(ఐజెయు) మండల నూతనకమిటి ఏకగ్రీవం

**-అధ్యక్ష, కార్యదర్శులుగా**

**నేలం శ్రీనివాస్ రూపన్ శంకర్**

గార్ల, ఆగష్టు4 (ప్రభాతవార్త):

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(ఐజెయు) జిల్లా అధ్యక్షులు చింతనూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గార్ల మండల నూతన కమిటిని ఏకగ్రీవం చేశారు. ఆదివారం స్థానిక కృష్ణతార ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సంఘం మండల ప్రథమ మహసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని సంఘం జిల్లానాయకులు, మండల కమిటి నాయకులతో కలిసి తొలుత పత్రికారంగానికి ఎనలేని కృషిచేసి ప్రాణాలర్పించిన జర్నలిస్టు షోయాబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. సంఘం మండల గౌరవ అధ్యక్షులుగా తాళ్ళూరి కొండల్‌రావు, మండల అధ్యక్షులుగా నేలంశ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా రూపన్‌శంకర్, ఉపాధ్యక్షులుగా దువ్వసతీష్, మందుల వెంకటరమణ, కృష్ణకుమార్, సహాయకార్యదర్శులుగా జాన్‌ఖాన్, శాంతికుమార్, కోశాధికారిగా మాదాశ్రీకాంత్, గౌరవ సలహాదారులుగా కందునూరి ఈశ్వరలింగం, వజ్రం నాగేశ్వ రావు, కార్యవర్గసభ్యులుగా వెంకటేశ్వర్లు, రవిశంకర్, సురేందర్, నరసింహారావు, తరుణ్, రాజశేఖర్,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐజెయు సంఘం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటు ప్రజాసమస్యల పరిష్కారంలో పత్రికారంగం ఎంతో కృషి చేస్తుందని, ఇటువంటి కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వ





వైఫల్యం చెందిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా సమస్యలను పరిష్కరించాలని కోరారు. 10లక్షలబీమా, ప్రవేటు పాఠశాలలో పిల్లలకు ఉచితవిద్య అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,లను కలిసి కోరినట్లు ఆయన తెలిపారు. మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం, తదితర సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తామని, సంఘం బలోపేతానికి కృషి చేస్తామని, ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సై జీనత్‌కుమార్, పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, గుండా వెంకటరెడ్డి,లు ఈసమావేశంలో పాల్గొని సౌహార్దసందేశాలు ఇచ్చారు. అనంతరం హాజరైన అతిధులను శాలువాలు, పూలమాలతో గౌరవంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లాకార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్‌బుడాన్, సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, కౌన్సిల్ సభ్యులు తోడేటిరాము, వెంకటరమణ, ఆవుల యుగేందర్, ఎలక్ట్రానిక్‌మీడియా జిల్లా కోశాధికారి గండి సీతారాములు, మండలంలోని సంఘం వర్కింగ్ జర్నలిస్టులు, తదితరులున్నారు.

# ప్రభుత్వ మొండి వైఖరిపై చేనేతలు ఉద్యమించాలి

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

చేనేతలపై ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ఉద్యమాలకు సిద్ధం కావాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు తీరం దాస్ ధనుంజయ్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న వలకాటి రాజకుమార్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సంఘం సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎలిమినేటి కుమార్, బింగి నరసింహాలను జిల్లా ప్రధాన కార్యదర్శులుగా నియమించడంతో తాము పద్మశాలి ఐక్యత కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సిద్దుల పద్మ, వీర మోహన్, గుజ్జ అశోక్,



సేవా సంఘం అధ్యక్షులు, అమృత ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్టిపోలు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ బాధితులకు సహాయాన్ని అందించి అండగా నిలువండి

వలిగొండ (ప్రభాతవార్త):

ప్రకృతి వైపరీత్యంతో కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి మరణించిన 300పైగా కుటుంబాలకు, గాయాలపాలై వైద్యాన్ని అందుకుంటున్న క్షతగాత్రులకు, నిరాశ్రయులకు అండగా నిలిచి ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం పులిగిల్ల గ్రామంలో కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ.. క్షతగాత్రులకు, నిరాశ్రయులందరికీ అండగా నిలవాల్సిన అవసరం ప్రస్తుత సమయంలో ఉందని, వారిని ఆదుకునేందుకు సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ దేశవ్యాప్తంగా ఈనెల 4,5 తేదీల్లో విరాళాల సేకరణ నిర్వహించాలని పిలుపునిచ్చిందన్నారు. సీపీఎం పార్టీ సేకరించిన విరాళాలను జిల్లా, రాష్ట్ర కమిటీల ద్వారా కేరళ బాధితులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, సీపీఎం నాయకులు దొడ్డి బిక్షపతి, వడ్డమాని వెంకటయ్య, కొమ్మిడి సత్తిరెడ్డి,



ఈర్ల రమేష్, మారబోయిన ముత్యాలు, వడ్లకొండ శంకరయ్య, బొద్దు రాములు, వడ్డేమాన్ మధు, వేముల నాగరాజు, వరికుప్పల శంకరయ్య, వేముల అనిల్, వేముల నర్సింహా, వరికుప్పల బాబు, వేముల టెండూల్కర్, వేముల జ్యోతి బాబు, దయ్యాల నరసింహ, వనం యాదయ్య, దశరధ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఆదివారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకోసం ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 800 మందికిపైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. లింగయ్య సావిత్రిల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజగం శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, బెజగం సాయి, మార్త జగదీశ్వర్, బుదమ సత్యనారాయణ, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, ఉప్పల శ్రీనివాసులు, మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, పుల్లూరు



శ్రీను, మాశెట్టి శ్రీనివాసులు, ఇమ్మడి నర్సిములు, పులిగిల్ల శ్రీనివాసులు, బుదమ నవీన్, నిశాంత్, యశ్వంత్, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్య కార్యమని అన్నారు.

## నిషేధిత గుట్కా, టొబాకో ప్యాకెట్లు పట్టుకున్న పట్టణ పోలీసులు

వలిగొండ (ప్రభాతవార్త):

విశ్వాసనీయ సమాచారం మేరకు వలిగొండ పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం ఎదురుగా ఉన్న పాన్ షాపులో నిషేధిత గుట్కా, టొబాకో ప్యాకెట్లను ఆదివారం స్థానిక పోలీసులు పట్టుకోవడం జరిగింది. వివరాలు గులాం సైదాని పాన్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అక్రమ ఆర్జనే దహంగా నిషేధిత గుట్కా టొబాకో ప్యాఏట్లు విక్రయిస్తూ ఉన్నాడు. అతని వద్ద నుండి సుమారు 700 ప్యాకెట్లు వివిధ కంపెనీలకు చెందినవి స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి సంబంధిత అధికారులకు నివేదిక అందించడం జరిగినట్లు ఎస్ఐ డి.మహేందర్ లాల్ తెలిపారు.



## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కల్లూరి శ్రీనివాసరెడ్డి ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజాపేట మండల అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుడిగే పెంటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గడిపల్లి శ్రవణ్ కుమార్, రఘునాథపురం అధ్యక్షులు బింగి రమేష్, యువజన విభాగం నాయకులు బల్ల యాదేశ, కలకుట్ల సంపత్, కటకం గణేష్, బల్ల మహేష్, చల్లూరు చిన్న పోచయ్య, కిరణ్, భాను మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు

మిర్యాలగూడ, ఆగస్టు 4 (ప్రభాతవార్త)

ఉద్యోగులు, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిసర్నాల వెంకన్నయాదవ్ అన్నారు. ఆదివారం యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్, పట్టణ అధ్యక్షులుకట్టెబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో స్థానిక యాదవ సంఘం భవనం మిర్యాలగూడలో పధోన్నతి పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మోటకొండూర్ (ప్రభాతవార్త):



అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని 49 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యాయి. మంజూరైన చెక్కులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మండల కేంద్రానికి చెందిన చంద్రగిరి స్వామి కుటుంబానికి ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి భాస్కరుణి రఘునాథరాజు, భూమండ్ల శ్రీనివాస్, భూమండ్ల అశోక్, బుగ్గ మహేష్, బాల్ద రామకృష్ణ, కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు, బీరకాయల రాములు, జూకంటి మధు, భూమండ్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



అమావాస్య సందర్భంగా ఆదివారం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అధ్యక్షులు, మాజీ పర్యాటక శాఖ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, తెలంగాణ కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ గుప్తా, తెలంగాణ కోశాధికారి నారాయణ, జిల్లా అధ్యక్షులు సరాపు సంతోష్, కుక్కుటపు చంద్రశేఖర్ గుప్తా, పట్టణ అధ్యక్షులు చీకటిమల రాములు గుప్తా, కోశాధికారి జంగాల హనుమంతరావు, అర్థం నవీన్, బిజ్యాల శ్రీనివాస్, ఆగిరి అవినాష్, తడక మురళి, అన్నదాత కోకల సందీప్, మంచుకొండ వినోద్, ఉమా మహేశ్వర్, ఆరూరు రవికాంత్, బచ్చు రంగ లక్ష్మణ్, మంచిగంటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురంలో ఆర్యవైశ్యుల అన్నదానం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతినెల అమావాస్య రో జు నిర్వహించే కార్యక్రమంలో భాగంగానే శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం భవనం వద్ద అన్నదానం నిర్వహించగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అభినందించారు. రఘునాథపురం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఉప్పుల సిద్ధి లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

# నేటి నుండి 9వ తేది వరకు జరుగనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

గ్రామలు, పట్టణాలు, ప్రజలు, మహిళా సంఘాలు, యువత, ప్రముఖులతో కార్యక్రమం నిర్వహణ ప్రధాన్యత తెలియజేయుట. పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీల నిర్వహించుట జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు, మొక్కల పెంపకం, సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు వ్యాసరచన, పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమ నిర్వహణపై అవగాహన కల్పించుట జరుగుతుందని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా తయారు చేయుట అని తెలిపారు. చెత్త సేకరణ వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయుట జరుగుతుందని అన్నారు. మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి మరుగుదొడ్లు మంజూరు చేయుట జరుగుతుందని తెలిపారు.

### 6వ తేదినా...

మంచినీటి ట్యాంకులు శుభ్రపరుచుట, క్లోరినేషన్ చేయుట. మంచినీటి పరీక్షలు నిర్వహణకు క్లోరినేషన్ కిట్లు అందుబాటులో ఉంచుట, ఇంకుడు గుంతలు లేని ఇండ్లను గుర్తించి, ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలి, కమ్యూనిటి ఇంకుడు గుంతలు నిర్మాణానికి చర్యలు చేపట్టుట జరుగుతుందని అన్నారు. చెరువులు, కుంటలు కలుషితం కాకుండా పరిరక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

### 7వ తేదినా...

మురుగుకాల్వలు పూడిక తీయుట, వర్షపు, మురుగునీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీల్లోకి మళ్లించుట, లోతట్టు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టుట జరుగుతుందని తెలిపారు. తాగునీటి చేతిపంపులు వద్ద మురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టుట జరుగుతుందని అన్నారు.

### 8వ తేదినా..

వైద్య ఆరోగ్యశాఖ ద్వారా డెంగీ, మలేరియా, డయేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించుట గ్రామాల్లో జ్వర సర్వే నిర్వహించుట, జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, అత్యవసర వైద్య క్యాంపులు ఏర్పాటు చేయుట జరుగుతుందని, నీటినిల్వలుండే ప్రాంతాలను గుర్తించిదోమలు వ్యాప్తి జరుగకుండా మురుగుకుంటల్లో అయిల్ బాల్స్, గంభూషియా చేపటు వేయుట జరుగుతుందని అన్నారు. మున్సిల్ పరిధిలో యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్ వినియోగంలోకి తేవడం, వీధి కుక్కలు అదికంగా సంచరించే ప్రాంతాలను గుర్తించి యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంలో కు.ని శస్త్రచికిత్సలు నిర్వహించే విధంగా మున్సిపల్ కమిషనర్, పశు సంవర్థక శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

### 9వ తేదినా..

మంగళ, శుక్రవారాల్లో డ్రై డేలు ప్రతి కుటుంబం డ్రైడై పాటించే విధంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట, పంచాయతీ, మున్సిపాల్టీలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లు గుర్తించి తొలగించుట, రహదారుల ప్రక్కన ఎండిపోయిన చెట్లు గుర్తించి తొలగించడం, తిరిగి చనిపోయిన మొక్కలు స్థానాల్లో మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు.

# కాలనీల సమస్యలు పరిశీలించిన ఎమ్మెల్యే

## ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం

**హసన్ పర్తి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అస్తవస్తంగా జరిగిన అభివృద్ధి పనులను, వాటి పురోగతిని తెలుసుకొనుటకు స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదివారం 1వ డివిజన్‌లోని ఎర్రగట్టుగుట్ట, మంత్రపురి కాలనీ, కాకతీయ కాలనీలను స్వయంగా తిరిగి పరిశీలించారు. కమిషన్‌ల కోసం, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఆగమేఘాల మీద శిలాఫలకాలను వేసి చేతులు దులుపుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన తప్పిదాలను తమ ప్రభుత్వం చేయబోదని, నిషితమైన పరిశీలన తర్వాత అస్తవ్యస్తంగా ఉన్న అంతర్గత రోడ్లను, డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించి కాలనీవాసుల కష్టాలను తీరుస్తానని అన్నాడు. అసంపూర్తిగా ఉన్న పనులను సైతం పూర్తి చేసి ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చాడు. ఒకటవ డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాలనీ సమస్యలను తన దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకొచ్చి అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యులు కావాలని సూచించారు. కాలనీ



వాసులు సైతం పార్టీలకతీతంగా అభివృద్ధిని కోరుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు చిర్రా నరేష్ గౌడ్, దేవరకొండ అనిల్, గడ్డం శివరాం ప్రసాద్, వీసం సురేందర్‌రెడ్డి, ఆరెల్లి వెంకటస్వామి, పెద్దమ్మ నరసింహారావు, మూలనరోతం రెడ్డి, కనుపర్తి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా గుండాల రాజ్యమేనా..?

## గుడిసెవాసులను బెదిరిస్తున్న ప్రైవేట్ వ్యక్తులు

## పోలీస్‌లకు పిర్యాదు చేసిన గుడిసెవాసులు





**మహబూబాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త**

మున్సిపాలిటి పరిధిలోని గౌతమబుద్ధ కాలనీలో గత ఐదు సంవత్సరాల క్రితం 287 ప్రభుత్వ భూమిలో నిరుపేదల గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. గతంలో రెవెన్యూ వారు పలుమార్లు గుడిసెలను తొలగించడం జరిగిందని మరల వారు గుడిసెలను పునర్‌నిర్మాణం చేసుకున్నామని సురుగు ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది నెలల నుండి కాలనీ వాసులపై ప్రభుత్వం నుండి ఎలాంటి దాడులు జరుగలేదని కాని ఆదివారం కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు వచ్చి గుడిసెలను తొలగించి మాపై దాడులకు ప్రయత్నించారని ఆరోపించారు. వచ్చిన దుండగులు టాటాఎస్ నిండా వచ్చి రాళ్లు, గొడ్డళ్లు, ఇనుపరాడ్లతో తమపై హత్య ప్రయత్నం చేశారని ఇందులో కొంతమందిని విచక్షణ



రహితంగా కోటి హింసించారని తెలిపారు. కొందరిపై కట్టెలతో కోట్టడమే కాకుండా గొడ్డలితో నరుకుతామని చెప్పి మహిళా అయి ఉండి ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడడం ఏంటని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాపై గుండాలను పంపించి దాడులకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశామన్నారు. దుండగులను పట్టుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# నేటినుంచి స్వచ్ఛ-పచ్ఛదనం కార్యక్రమం ప్రారంభం

## జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

**జనగామ కలెక్టర్, ఆగస్టు 4 ప్రభాతవార్త :**



నేడు (సోమవారం) నుంచి స్వచ్ఛ-పచ్ఛదనం కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ-పచ్ఛదనం కార్యక్రమాన్ని జిల్లాలో ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత పచ్ఛదనం పెంపునకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన చర్లపల్లి పాఠశాల విద్యార్థి

## శుభాకాంక్షలు తెలిపిన విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులు



**నడికూడ, ప్రభాతవార్త:**

రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ పాఠశాలకు గత నెలలో జరిగిన ఈవెంట్స్‌లో మండల, జిల్లా రాష్ట్ర స్తాయిలో రాణించి రాష్ట్ర స్థాయి స్పోర్ట్ పాఠశాలకు ఎంపికయిన మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న గూడూరు అయాన్ కుమార్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, విద్యాశాఖ అధికారిని రమాదేవి, మండల నోడల్ ఆఫీసర్ హనుమంత రావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోద్యాయులు నూతి వేణుగోపాలస్వామి, అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ కందికట్ల రమ విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

# డ్రగ్స్ నిర్మూలిద్దాం ... డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు: ఎఎస్పి

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 04, ప్రభాతవార్తం**

డ్రగ్స్ నిర్మూలిద్దాం ... డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ అన్నారు. స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మత్తు పదార్దాల నిర్మూలన వాల్ పోస్టర్లను ఏఎస్పి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్ధాలకు బానిసై యువత బంగారు భవిష్యత్‌ను అందకారం చేసుకోవద్దని సూచించారు. నేడు యువత మత్తు పద్దారాల వినియోగం ద్వారా ప్రమాదంలో పడే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డబ్బు సంపాదన కోసం కొందరు గంజాయి వంటి మత్తు పదార్దాలను విక్రయిస్తున్నారని ఇలాంటి స్వార్ద పరుల చేతుల్లో యువత బలి కావొద్దని ఆయన అన్నారు. విద్యార్థులపై ఎంతో ఆశతో తల్లిదండ్రులు ఉన్నత చదువులు చదివించి మీ భవిష్యత్‌కోసం ఎదురు చూస్తున్నారని, తల్లిదండ్రుల గురించి యువత ఆలోచించాలని సూచించారు. మత్తు పదార్ధాలు సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్దాల నిర్మూలణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. డ్రగ్స్ గంజాయి గురించి సమాచారం అందించిన వారికి నగదు బహుమతి అ అందజేయబడుతుందని, సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యమ్రంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, విద్యార్థులు , ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

